నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
# విలేకరులు కావలెను
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..
మణుగూరు టౌన్, దుమ్ముగూడెం, అశ్వారావుపేట రూరల్‌లో
నోట్ : అనుభవం కలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.
జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




మంగళవారం 28, జనవరి 2025 8 పేజీలు



- ప్రజలను మభ్యపెట్టడానికే గ్రామసభలు
- ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నూరు శాతం అమలు చేయాలి
- అమలు కాకపోతే దశలవారీగా ఉద్యమాలు చేపడతాం
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

## సంక్షేమ పథకాల అమలులో
# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ,అనర్హులకు సంక్షేమ పథకాలను అంటకడుతున్నారని ,అసలైన లబ్ధిదారులకు అందకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు . పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండల కేంద్రంలోని ఎస్‌కేటీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం బి ర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బి ఆర్ ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు , మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా, సంక్షేమ పథకాల అమలులో పూర్తిస్థాయి సఫలం సాధించలేదన్నారు.

వివరాలు 2లో..



## ఏసీబీ అధికారులకు చిక్కిన లంచగొండి ఆఫీసర్

ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డుల విషయమై 2500 లంచం డిమాండ్

6వ పేజీలో...

## భూ వివాదంలో
# పరస్పర దాడులు



పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )- పాల్వంచ పట్టణ పరిధిలోని శ్రీనివాస కాలనీ పక్కన గల భూమి వద్ద భూమి యజమాని చిటికెన ముసలయ్య పంట పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్ళగా సుమారు ఉదయం 10 గంటల సమయంలో సముద్రాల సైదులు, సముద్రాల రామకృష్ణ, కోటిపల్లి సాయిబాబా, ఆయన కుమారులు రమేష్, మహేష్ లు వారితో పాటు మరో నలభై మందిని తీసుకొని వెళ్లి చిటికెన ముసలయ్య పై దాడి చేసి విచక్షణ రహితంగా కర్రలతో కొట్టటం జరిగిందని స్థల యజమాని ఆరోపించారు . ఆపడానికి అడ్డువెళ్లిన కందుకూరి రాము ఇంకొకరిపై కూడా దాడి చేశారన్నారు. దాడిచేసిన వారిపై స్థానిక పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయటం జరిగింది.

2లో

## గిరిజన రైతులకు
# సాగునీటి సౌకర్యం కల్పించండి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
ఐటిడిఎ, అటవీ శాఖ అధికారులకు వినతి



లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ ) - లక్ష్మీదేవిపల్లి మారుమూల ఏజెన్సీ గ్రామాల పోదు రైతులకు సాగునీటి సౌకర్యం ఏర్పాటు కోసం విద్యుత్, మోటార్లు ఏర్పాటు చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. మండలంలోని లష్మిపురం, బొజ్జలగూడెం, చింతకుంట గ్రామపంచాయతీల్లో పర్యటించి అక్కడి పోడు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అటవీ శాఖ అధికారులకు వినతిపత్రం అందించి ఐటిడిఎ అధికారులకు సమస్యను వివరించారు.

2వ పేజీలో...

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్

భద్రాద్రికొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్ )- జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.




2వ పేజీలో...

## సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

మొదటి పేజీ తరువాయి

గ్రామసభలు కేవలం ప్రజలను మభ్యపెట్టడానికే అంటూ దుయ్యపట్టారు . అర్హులైన పేదలకు ఇళ్ళు,రేషన్ కార్డులు కేటాయించడంలో సాంకేతిక లోపాలతో పాటు అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అనర్హులను చేర్చడం,అర్హులైన పేదలను పక్కన పెట్టడం అధికారుల తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు.సమాజిక ఆర్థిక సర్వేలో ఇళ్ల స్థలాలు లేని వారికి ఫోటోలు తీసినప్పటికీ, వారి పేర్లు లబ్ధిదారుల జాబితాలో కనిపించకపోవడం ప్రజలలో నిరాశ కలిగించిందని తెలిపారు.ఇంటింటికి వెళ్లి సర్వే చేసిన అధికారులు, అర్హుల జాబితాను సక్రమంగా రూపొందించకపోవడం బాధాకరం అని ఆయన అన్నారు.కళ్యాణలక్ష్మి పథకంపై విమర్శలు చేస్తూ లక్ష రూపాయలు అందజేస్తామని చెప్పిన ప్రభుత్వం తులం బంగారం వంటి హామీలను అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసే విధంగా ఉందని ఆరోపించారు. గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రణాళికబద్ధంగా జరగడం లేదని, సంక్షేమ పథకాలకు అర్హులను ప్రామాణికంగా గుర్తించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని చెప్పారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకుని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత కల్పించకపోతే ప్రజల సహాయంతో ఉద్యమాలు చేపట్టే అవకాశం ముందని హెచ్చరించారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వ బాధ్యతను మరింత నిబద్ధతతో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని రేగా కాంతారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున్, వెన్న అశోక్ సూది రెడ్డి గోపిరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## భూ వివాదంలో పరస్పర దాడులు

మొదటి పేజీ తరువాయి



ప్రస్తుతం చిటికెన ముసలయ్య పాల్వంచ గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు .– నిమ్మకు నీరెత్తిన అధికారులు, పోలీసు, యంత్రం – బీసీ సంక్షేమ సంఘం నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చిటికెన ముసలయ్య అసైన్మెంట్ పంటపొలాన్ని ధ్వంసం చేసిన దుండగులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని తూముల శ్రీనివాస్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమిళ్ళ శంకర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు బీసీ సంక్షేమం జిల్లా నాయకులు జక్కుల పాల్గొన ముదిగొండ రాంబాబు కంచర్ల శ్రీనివాస్ నిమ్మల రాంబాబు సాలికోల శివకుమారి రోజా రాణి పావురాల రామ తులసి సక్కుబాయి సుధాకర్ తదితరులు ఈ దుశ్చర్యను ముక్తకంఠంతో కండించారు.

## గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించండి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ మూడు గ్రామపంచాయతీల్లోని గిరిజన రైతులు అనాదిగా పోడు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారని, వీరి భూములకు సాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సుమారు 120 మంది గిరిజన రైతులు తమ భూములకు విద్యుత్, బోర్లు ఏర్పాటు చేయాలనీ దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. అధికారులు స్పందించి త్రి పేస్ విద్యుత్, బోర్లు ఏర్పాటు చేయడంద్వారా గిరిజనులకు సాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ కోరారు. సాబీర్ పాషా వెంట మండల నాయకులు దార శ్రీనివాస్, వర్స రామస్వామి, జోగా రామయ్య, కంటెం సత్యనారాయణ, రాజశేఖర్ తదితరులు వున్నారు.



## మానవసేవే మాధవసేవ...

### సేవ దృక్పథంతో కలిగిన వారు భగవంతుడితో సమానం

### చేయూత ట్రస్టు సేవలు అభినందనీయం...

### తాసిల్దార్ ముజాహిద్.

**బూర్గంపాడు. సూర్య (మేజర్ న్యూస్) –** ఆపదలో ఉన్న నిరుపేదలకు సహాయం చేసే భగవంతుడికి సహాయం చేసినట్లేనని మానవసేవే మాధవసేవ అని బూర్గంపాడు మండల తాసిల్దార్ ముజాహిద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మొరంపల్లి బంజరు గ్రామం రైతు వేదికలో చేయూత ట్రస్ట్ ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా చేయూత ట్రస్టు సభ్యులందరికీ ట్రస్ట్ ఐడీ కార్డ్స్ ను ఆవిష్కరించి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి వ్యక్తి స్వార్థంతో జీవిస్తున్నారని అలాంటి సమాజంలో ఎవరి జీవితం వారిదేనని బిజీ బిజీగా ఉండే సమయంలో కూడా నిరుపేదలను ఆదుకోవాలని సంకల్పంతో చేయూత ట్రస్ట్ ను ఏర్పాటు చేసి విద్య వైద్య అనే రెండు ప్రధాన రంగాలను ఎంచుకొని ఆర్థిక సహాయం అందిస్తూ పేదరిక కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న చేయూత ట్రస్ట్ ని ప్రత్యేక అభినందనలు తెలిపారు. సేవ అనేది గొప్ప వరమని సేవ చేసే గుణం ఉన్నవారు భగవంతుడు కంటే గొప్పవారని కొనియాడారు. చేయూత ట్రస్టు కేవలం బంజర గ్రామమే కాకుండా మండలం ఇతర మండలాల్లో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ట్రస్టులో ఉన్నవారు ఎలాంటి వ్యక్తిగత మనస్పర్ధలు లేకుండా సమిష్టి నిర్ణయంతో ముందుకు కదలటం చాలా సంతోషమని అన్నారు. బ్లడ్ ఆర్గనైజేషన్, మెడికల్ క్యాంపు, కాలుష్యంపై అవగాహన కార్యక్రమాలు, నిరుపేదలు చదువుకునేందుకు గ్రంథాలయం ఏర్పాటుకు శ్రీకారం, ఇలాంటి కార్యక్రమాలు చేయటం పేద ప్రజల మనసును తడుతున్నాయన్నారు. సహాయం అన్నది అడగకుండానే చేసే మనస్తత్వం కలిగిన వారు చేయూత ట్రస్ట్ సభ్యులు కావటం ఆ ట్రస్టు ముందుకు సాగటంలో విజయం సాధించినట్లేనని అన్నారు. ట్రస్ట్ కార్యక్రమంలో పాల్గొంటూ తన అదృష్టమని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టి నేటి సమాజానికి సేవ అనే పదానికి చేయూత అనే పేరు కీర్తించేలా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. అనంతరం ట్రస్టు సభ్యులందరికీ ఐడీ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ చేయిత ట్రస్టు టీంకు ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడం లక్ష్మీనారాయణ రెడ్డి, సారెడ్డి దామోదర్ రెడ్డి, అలవాల సీతారామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భవాని, వ్యవసాయక అధికారి వైష్ణవి, ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, (కెవి ) ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జె.మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, సహాయ కోశాధికారి గాదె నర్సిరెడ్డి, గౌరవ అధ్యక్షులు కైపు చిన్ననాగిరెడ్డి, సభ్యులు వెంకట్రామిరెడ్డి, మేడం లక్ష్మిరెడ్డి, బి. బాలు, తమ్మినేని శ్రీనివాసరావు, కామిరెడ్డి వెంకటరెడ్డి, కామిరెడ్డి నరసింహారెడ్డి, కంకర నరసింహారెడ్డి, బొబ్బల వెంకటరామిరెడ్డి, కామరెడ్డి వెంకట నాగిరెడ్డి,ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 29 నుండి ఫిబ్రవరి 22 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు మరియు మార్చి 5 నుంచి 25 వరకు జరిగే పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 10173 మంది రెండవ సంవత్సరం 10,062 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు జిల్లాలో 65 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12 వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండు సెక్షన్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, మెడికల్ శిబిరాలు, ఆర్టీసీ బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజుల్లో 144 సెక్షన్ అమలు తప్పక ఉండాలని , కేంద్రాల దగ్గరలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని సూచించారు. ఏ ఒక్క కేంద్రంలో సెల్ ఫోన్ అనుమతించ వద్దని, పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు మానసిక వికాస తరగతులను నిర్వహించి వారిలో పరీక్షల పట్ల ఉన్న భయాందోళన తొలగించాలని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించి నూరు శాతం ఉత్తీర్ణతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. వెంకటేశ్వరరావు, కొత్తగూడెం ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ ,టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి , ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ అరవింద్ బాబు, జిల్లా అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉద్దేశపూర్వకంగానే అక్కడ ఘర్షణ వాతావరణం సృష్టించారు



### ఎవరిపై కూడా కాంగ్రెస్ నాయకులు దాడి చేయలేదు

### తోపులాటలో రావి కింద పడటంతో గాయాలయ్యాయి

### దానిని కూడా మా పార్టీ తరపున చింతిస్తున్నాము

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి ఘర్షణ చెలరేగలేదని. ఉద్దేశపూర్వకంగా అక్కడ కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. బెండాలపాడు లో జరిగిన ఘర్షణకు సంబంధించి సోమవారం చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమం బెండలపాడు గ్రామంలో కన్నుల పండుగగా జరిగిందని. వచ్చిన గ్రామ ప్రజలు కూడా ఎమ్మెల్యేను పూల వర్షంతో స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమం ఇంత గొప్పగా విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు సాయంత్రం నాలుగు గంటల సమయంలో పంచాయితీ కార్యాలయం వద్దకు వచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని.అది గమనించిన కాంగ్రెస్ నాయకులు పంచాయతీ ఆఫీస్ కు చేరుకొని ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం ఎందుకు చేస్తున్నారని. బిఆర్ఎస్ నాయకులను నిలదీశారు. దీంతో ఇరువు వర్గాల మధ్య తోపులాట జరిగిందని. ఈ తోపులాటలో రవి కిందపడి తలకు గాయం కావడం జరిగిందన్నారు. దానిని మేము కూడా పార్టీ పరంగా తీవ్రంగా చింతిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు సజావుగా కొనసాగుతున్న సమయంలో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని. అందులో భాగంగానే ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఖండించారు. ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారం గోవిందరావు, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, ఫజల్ బక్షి, బొర్రా సురేష్, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, ఎస్డి రసూల్, సారెపల్లి శేఖర్, గాదె శివప్రసాద్, మహేష్, చాపల మడుగు రాములు, రెడ్డి పోగు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## వేధిస్తున్న డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



**పినపాక,సూర్య (మేజర్ న్యూస్)–** వైద్య సిబ్బందిని నోటికి వచ్చినట్లు తిడుతూ బెదిరిస్తూ, వేధిస్తున్న డాక్టర్ దుర్గాభవానిపై చర్యలు తీసుకోవాలని సోమవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్య సిబ్బంది నిరసన దీక్ష చేపట్టారు. వైద్యురాలైన దుర్గాభవాని వేధింపులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు విన్నపం ఇచ్చినప్పటికీ స్పందించక పోవడం వలన, ఇంకా వేధింపులు ఎక్కువ అయినందున తప్పని పరిస్థితుల్లో దీక్షను చేపట్టడం జరిగిందని సిబ్బంది వాపోయారు. డాక్టరు పై చర్యలూ తీసుకొనే వరకు దీక్షలు విరమించేది లేదని పి హెచ్ సి సిబ్బంది అన్నారు.ఈ దీక్షలకు మద్దతుగా పిహెచ్ సి కరకగూడెం , జానంపేట సిబ్బంది పాల్గొన్నారు .ఈ దీక్షలను మెడికల్ , హెల్త్ జేఏసీ చైర్మన్ , జిల్లా ఐ ఎన్ టి యూ సి నాయకులు గొంది వెంకటేశ్వర్లు ,మణుగూరు డివిజన్ జాక్ ,ఐ ఎన్ టి యూ సి నాయకులు శీలం వీరాస్వామి పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు.జిల్లా అధికారులు, కలెక్టర్ , స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ జట్టు కెప్టెన్‌గా పోలెబోయిన వైష్ణవి రత్న



**పినపాక, సూర్య( మేజర్ న్యూస్)–** జాతీయ స్థాయి అండర్– 17 బాలికల క్రికెట్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్టుకు పినపాక చెందిన వైష్ణవిరత్న ఎంపికైంది. ఆమె పినపాక జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతూ హైదరాబాదులోని నెక్సజెన్ క్రికెట్ అకాడమీ శిక్షణ పొందుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా కెప్టెన్ గా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఖమ్మం జట్టుకు ప్రథమ స్థానం రావడంలో తనదైన పాత్రకు తెలంగాణ జట్టుకు కెప్టెన్ గా ఎంపికైనట్టు ఖమ్మం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నరసింహమూర్తి ప్రకటనలో తెలిపారు.

## మైలారంలోని రాగి గనులను పునరుద్ధరించాలి

### ఆదివాసి, గిరిజనులకు ఉపాధి కల్పించాలి

### కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి వినతి

### బిజెపి లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్



**లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం లోని మైలారంలో గల రాగి గనులను పునరుద్ధరించి ఆదివాసి, గిరిజనులకు ఉపాధి కల్పించాలని లక్ష్మీదేవి పల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ కోరారు. సోమవారం హైదరాబాద్. కేంద్రమంత్రి నివాసంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ మైలారంలో గత 40 సంవత్సరాల క్రితం రాగి గనులు ఉండేవని తెలిపారు. వాటిని మూసివేయడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి లేకుండా పోయిందని తెలిపారు. తిరిగి రాగి గనులను పునరుద్ధరణ చేయించి, ఈ ప్రాంత ఆదివాసి, గిరిజన ఇతర, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చూడాలని కోరారు.. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రాగి గనులను తిరిగి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమస్యేను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి వాటిని మునగడలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, ఆ ప్రాంత యువతకు ఉపాధి లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల అధ్యక్షుడు. శంభు. మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం నాయక్. హతిరామ్ నాయక్. బాలాజీ నాయక్. శ్రీనివాస్ నాయక్. రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఫణి



**కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని డీపీఆర్ఓ కార్యాలయంలో సబ్ ఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న మాతంగి ఫణి కుమార్ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఫణి కుమార్ కి పలువురు అభినందనలు తెలిపారు.

## లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : డాక్టర్ మెంతన వసంతరావు



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఫిబ్రవరి 7న జరిగే చలో హైదరాబాద్ లో లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మెంతన వసంతరావు మాదిగ మాదిగలకు మాదిగ ఉప కులాలకు పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లందులోని కొత్త బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట వివిధ గ్రామాలు మండలాల నుంచి వచ్చిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మెంతన వసంతరావు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్న ఇచ్చిన పిలుపులో భాగంగా నిర్వహించ తలపెట్టిన ఛలో హైదరాబాద్ లక్ష డప్పులు ,వేల గొంతులు కార్యక్రమ జయప్రదం కొరకు డప్పు ప్రదర్శన ఇంటింటికీ ప్రచారం నిర్వహించామన్నారు. గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరగని పోరాటాలతో ఎస్సీ వర్గీకరణకు అనుకూల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలకే వర్గీకరణ చేసే అధికారాన్ని సుప్రీం కోర్టు కల్పించిందని, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో అనేక రాష్ట్రాలు వర్గీకరణ ప్రకటన చేపట్టాయి కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను నేనే ముందు చేస్తానని నిండు అసెంబ్లీ లో ప్రకటించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం,మాలల ఒత్తిడికి తలొగ్గి ఇప్పటిదాకా వర్గీకరణ కానివ్వకుండా కాలం గ%ఎఅ%పడం భరించరాని విషయం అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పకుండా కాలయాపన చేయకుండ చిరకాల మాదిగల స్వప్నమైన వర్గీకరణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించి జాతి పక్షాన నిలబడాలని కాంగ్రెస్ ెప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తారు. డప్పుల ప్రదర్శనకు ముఖ్య అతిథిగా జాతీయ కమిటీ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మానవతావాది మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాలు అలుపెరిగిన పోరాటం చేసి జాతిలో ఉన్న ఆత్మగౌరాన్ని నిలబెట్టిన మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఫిబ్రవరి 7 వ తేదీన వేల గొంతులు లక్ష డప్పులు సాంస్కృతిక ప్రదర్శనకు లక్షలాది డప్పులు వేసుకొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు. ఈ డప్పు యాత్రలో ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి మంతెన వసంతరావు,మంతెన ప్రభాకర్, గుండాల మండల అధ్యక్షులు బొమ్మర్ల నాగేశ్వరరావు,కోండ్రు లక్ష్మీనారాయణ, కొప్పుల బాబు, తప్పెట్ల అశోక్,కొమరారం కాంపాటి మధు ,కంపాటి లాజర్ కంపాటి కిరణ్, బయ్యారం మండలం భాస్కర్, కేదార్ శ్రీను, మంతెన వెంకటయ్య మెంతిన నాయుడు మంతెన చంద్రయ్య మంతెన పురుషోత్తం టేకులపల్లి మండల అధ్యక్షులు. పొలపొంగు వెంకటేశ్వర్లు , ఇల్లందు మండలం న కాంతారావు నెమలి ఎల్లయ్య, దనసరిపురి లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## 23వ, వార్డు ప్రజల ఆదరణ మరువలేనిది – వై . శ్రీనివాస్ రెడ్డి

### వార్డు ప్రజలందరికీ పేరుపేరునా శిరస్సు వంచి కృతజ్ఞతలు

### రెండుసార్లు గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా

### ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశా

### అవినీతి అక్రమాలు, లంచాలు, సెటిల్ మెంట్స్ కుతావు లేకుండా పనిచేశా

### కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచా..సేవకుడిగా పని చేశా





**కొత్తగూడెం మున్సిపాలిటీ ,సూర్య (మేజర్ న్యూస్ )–** వార్డుతోపాటు కొత్తగూడెం మున్సిపల్ ప్రజా సమస్యల పరిష్కారం, సమగ్ర అభివృద్ధి కోసం పోరాడాని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు వై . శ్రీనివాస్ రెడ్డి అన్నారు .సోమవారం జరిగిన మున్సిపాల్టీ కౌన్సిలర్ల సన్మాన సభలో అయన మాట్లాడారు . వార్డులో అన్ని ప్రధాన రోడ్లు, గల్లీ రోడ్లు, సైడ్ కాలువలు, కల్వర్టులు, నిర్మాణం పూర్తి చేయటం జరిగింది.వార్డు ప్రజలకు చిన్న చిన్న ఫంక్షన్లకు, డ్వాక్రా మహిళ సంఘాల సమావేశాలకు ఉపయోగ కోసం 50 లక్షల నిధులు సాధించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం చేపించటం జరిగింది. కిన్నెరసాని మంచినీళ్లను ప్రతిరోజు టైం ప్రకారంగా అందించాలని పోరాడుతూనే.. వార్డులో రెండు పవర్ బోర్లు సాధించి నిర్మాణం చేసి పబ్లిక్ టాప్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు .వార్డులో కరెంటు సమస్యల పరిష్కారానికి కరెంటు పోల్స్, తీగలు, లైట్లు వేయించడం నాలుగు ట్రాన్స్ ఫార్మర్స్ఏర్పాటు చేసి లో వోల్టేజి సమస్యను పరిష్కరించడం జరిగింది.32 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి స్థలాలు 20 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు ప్రస్తుత ప్రజాపాలనలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు ఇప్పించుట కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు .గతంలో వస్తున్న 259 ఆసరా పింఛన్లు కాకుండా మరో 54 మందికి కొత్త ఆసరా పింఛన్లు మంజూరు చేపించడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పింఛన్లు ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు .76 జి ఓ ద్వారా 299మందికి రిజిస్ట్రేషన్ పట్టాలు ఒక్క రూపాయి లంచం లేకుండా ఆఫీసులు అధికారులు చుట్టూ తిరిగి ఇప్పించటం జరిగింది.అంతేగాకుండా కరోనా కష్టకాలంలో కూరగాయలు, పండ్లు, గుడ్లు, భోజనం ప్యాకెట్స్ నిత్యవసరాలు, మందులు పంచడంతోపాటు బ్లీచింగ్, స్ప్రే ,చేపిస్తూ ప్రజలకు అండగా ధైర్యంగా నిలబడటం జరిగింది.పట్టణ ప్రగతి పచ్చదనం పరిశుభ్రత తదితర అనేక కార్యక్రమాలతో వార్డులో పారిశుధ్యం ,రోడ్లు కాలువల క్లీనింగ్, బ్లీచింగ్ దోమల నివారణకు అనేక సార్లు ఫాగింగ్ చేపించటం జరిగింది.వార్డులో రోజు పారిశుధ్యం తడి పొడి చెత్త సేకరణ కోసం ట్రాలీ ఏర్పాటు చేయిపించడం జరిగింది. అదేవిధంగా వార్డులో ప్రజలందరూ తడి పొడి చెత్త వేరు చేయటం కోసం 690 కుటుంబాలకు చెత్త బుట్టలు పంపిణీ చేయడం జరిగింది. భవిష్యత్తులో పదవి ఉన్న లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనుల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం అధికారుల సహకారంతో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనన్న అండదండలతో.. రాష్ట్ర మంత్రులు మల్లు బట్టి విక్రమార్క , తుమ్మల నాగేశ్వర రావు , ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , కాంగ్రెస్ పెద్దల సహకారంతో నా శక్తి వంచన లేకుండా ప్రజలకు అండగా ఉంటానని.. అదేవిధంగా మీ అందరి ప్రేమ ,ఆప్యాయతలు, ఆదరణ.. ఎప్పటిలాగే ఉండాలని కోరారు .

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా ప్రశాంశ పత్రం అందుకున్న ఎస్సై సాయి కిషోర్ రెడ్డి





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** మండలంలో లా అండ్ ఆర్డర్ ను సక్రమంగా అమలుపరిచి అన్యాయాలు అక్రమాలకు తావు లేకుండా తనదైన శైలిలో మండల ప్రజలను చట్టాలపై అవగాహన కలిగించి ప్రజల మన్ననలు పొందుతున్న స్థానిక ఎస్సై బి సాయి కిషోర్ రెడ్డి కి 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ చేతులు మీదుగా సోమవారం జిల్లా కేంద్రంలో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా జూదాలపై ఉక్కు పాదం మోపి పేకాట స్థావరాలు పై మెరుపు దాడులు నిర్వహించి,మండలంలో కోడిపందాల నిర్వహణను అరికట్టి 2024 సంవత్సరం గాను జిల్లాలోనే సెకండ్ ర్యాంక్ లో ఎస్ఐ గా ఉత్తమ ఫలితాలను సాధించి మండల పేరు ప్రఖ్యాతలను జిల్లా వ్యాప్తంగా వినిపించేలా జిల్లా ఎస్పీ అభినందనలు అందుకున్న ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ని మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, అభినందనలు అందజేశారు.

# మహారాజ్ జయంతిని జాతీయ పండుగ గుర్తించాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** సేవాలాల్ మహారాజ్ జయంతి ని కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించాలని,తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిరిజన ఉపాధ్యాయ సంఘము రాష్ట్ర కార్యనిర్వహక అద్యక్షులు వి. హాథిరామ్ నాయక్ హైదరాబాద్ లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రులు గంగపురం. కిషన్ రెడ్డి ,కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి .సంజయ్, జతీయ నాయకులు చంద్రశేఖర్ లకు హాథిరామ్ నాయక్ బృందం సోమవారం వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. భారతదేశంలో14 కోట్ల బంజారా, లంబాడి జనాభా కలిగి ఉన్న ,బంజారాల ఆరాధ్య దైవమైన ,సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నిజాతీయ పండుగగా గుర్తించి, దేశ వ్యాప్తంగా, అధికారికంగా భోగే బంధారో నిర్వహించాలని డిమాండ్ చేశారు .బంజారా జాతి నాయక్ కరోబరి తండా వ్యవస్థ గోవులను ,పూజించి వాటిని కాపాడుకొనే విధానాన్ని, అమలు చేసిన ఘనుడని మద్యం మాంసం ముట్టుకో వద్దని తెలియజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ ,గరిక పాటి రామ్మోహన్ రావు, గిరిజన మార్చ రాష్ట్ర అధ్యక్షులు జారుపుల కళ్యాణ్ నాయక్ ,వినోద్ రావు , లాలు నాయక్ ,భూక్యా సీతారాం నాయక్ ,శ్రీను నాయక్, జరుపుల రామచందర్ ,బాలాజీ నాయక్ ,శంభు ,గాంధీ తదితరులకు పాల్గొన్నారు.

# మదర్సా అరబియా ఇమ్దాదుల్ ఉలూమ్ క్యాలెండర్ ఆవిష్కరించిన నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ ) –** కొత్తగూడెం పాత బస్సు డిపో నయీమ్ ఖురేషి కార్యాలయంలో సోమవారం మరిపెడ బంగ్లా, మహబూబాబాద్ జిల్లా, మదర్సా అరబియా ఇమ్దాదుల్ ఉలూమ్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉర్దూ ఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి , ఉర్దూఘర్ సెక్రెటరీ షరీఫ్ , జావిద్ గారు, హమీద్, అన్వర్, ఎండి .జమల్ తదితరులు పాల్గొన్నారు.

# నేరచరిత్ర కలిగిన వారికి ప్రోటోకాల్ పదవులా మాజీ ఎమ్మెల్యే మెచ్చా









**అలాంటి వారితో జిల్లాస్థాయి అధికారులు పర్యటించడం ఏంటి**

**ప్రజా పాలన పేరుతో గ్రామాల్లో కాంగ్రెస్ గుండాయిజం చేస్తుంది**

**నా బోర్డు నిదుల్లో అవకతవకలు జరిగాయి వెంటనే విచారణ చేపట్టాలి**

**మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు**

**దాడిని తీవ్రంగా ఖండించిన ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు**

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లో గుండాయిజం చేస్తూ బిఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులకు దిగుతున్నారని. ఇది ముమ్మాటికి హేయమైన చర్య అని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బెండలపాడు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు పై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను పక్కదోవ పట్టిస్తుందన్నారు. వాటిని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై, గుండాలతో దాడులు చేయించడమే కాకుండా, తిరిగి తప్పుడు కేసులు సైతం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం ఎవరికి శ్వాసతం కాదని దానిని ఈ కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. దాడులు చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై తిరిగి దాడులు చేయటం పెద్ద పని కాదని. కానీ ఆ సంస్కృతి మాకు గానీ మా పార్టీకి గానీ లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఇలాంటి దాడులకు ఎప్పుడు పూనుకోలేదని ఇక ముందు కూడా జరగకుండా తమకు దిశా నిర్దేశాలు చేశారన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీలో ఆ సంస్కృతి ఎక్కడ కనబడటం లేదన్నారు. అలాగే ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకులు పై దాడి చేసిన వాళ్ళు గతంలో నేరచరిత్ర కలిగి ఉన్నారని వారు జైళ్లలో కూడా ఉండి వచ్చారని. అలాంటివారికి జిల్లా దిశా కమిటీ సభ్యులుగా చేర్చడమే కాకుండా అతనితో అధికారులు చట్టా పట్టాలు వేసుకొని తిరుగుతూ సభ్య సమాజానికి అధికారులు ఏం మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తన తప్పిదాలను తన అసమర్థత పాలలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి నేర చరిత్ర కలిగిన వారికి పదవులు ఇచ్చి గ్రామాల్లో దాడులు చేయిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి దాడులు మానుకోకుంటే తిరిగి అదే రీతిలో సమాధానం చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ఈ మండలంలో నాబార్డ్ ద్వారా వచ్చిన నిధులు అవకతవకలు జరిగాయని తమ దృష్టికి వచ్చిందని దీనిని వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కమిటీని వేసి విచారణ చేపట్టాలని అలాగే బిఆర్ఎస్ నాయకులు పై దాడి చేసిన వారిపై రౌడీషీట్ కూడా ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఖమ్మంలో చికిత్స పొందుతున్న మేడ మోహన్ రావు, పోడియం రవిని, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు తో కలిసి హాస్పటల్ కి వెళ్లి పరామర్శించారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ రైతు సమన్ సమితి కార్యదర్శి నరుకుల్ల వాసు, ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు, చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర వెంకటేశ్వర్లు, చాపలమడుగు రామరాజు, కేలోతు శ్రీనివాస్ నాయక్,బడిగల శ్రావణ్, పోశం హనుమంతురావు, గుగులోత్ రమేష్, ఉగ్గం శ్రీను, కాకా లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ ఎన్నికల్లో ఐఎన్టీయుసి గెలుపుతోనే కార్మికులకు న్యాయం

**ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి**




**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్ )–** ఈ నెల 31న జరగునున్న ఐటిసి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయుసి గెలుపుతోనే కార్మికులకు న్యాయం జరుగుతుందని ఐటిసి ఐఎన్టీయూసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చి రెడ్డి అన్నారు. సారపాకలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఎన్ టి యుసి భారీ మెజార్టీ సాధించేందుకు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన అన్నారు.ఇప్పటికే కొన్ని ప్రధాన కార్మిక సంఘాల మద్దతుతో పాటు మరి కొన్ని వర్గాల మద్దతు సంపాదించిన ఐఎన్టీటియుసి కి 13వ వేతన ఒప్పందంలోని టిఎన్ టి యు సి కార్యవర్గంలో పని చేసిన కొందరు ముఖ్య నాయకులు కూడా మద్దతు తెలిపారని ఆయన పేర్కొన్నారు. కార్మిక వర్గాల్లో ఐఎ న్టీయూసీ మెజారిటీ పైనే చర్చ జరుగుతుందని, అన్నారు. టి ఎన్ టియుసి చేసిన 13 ఒప్పందమే ఐ ఎన్ టి యుసి, మిత్రపక్షాలకు విజయానికి బాటలు వేసిందని ఆయన తెలిపారు.అగ్రిమెంట్ ప్యాకేజీ తో పాటు కార్మికులకు ప్రమోషన్స్ రాకుండా దా రుణంగా ఒప్పందం చేశారని ఆయన ఆరోపించారు. కార్మికులకు జీవిత కాలం ఎంతో నష్టాన్నిన్ని చేకూర్చిందని, ఈ విషయంపై కార్మికులు చర్చించుకుంటున్నారని ఆయన తెలిపారు. పల్ పెన్సింటివిలో స్లాబులు మార్చి 1200 వందల మంది కార్మికులను నష్టం చేకూర్చిందని ఆయన అన్నారు. ఐటీసీ కర్మాగారంలో ఇప్పటివరకు ఐఎన్టి యు సి ఏడు వేతన ఒప్పందాలను చేసిందని ఆయన అన్నారు.ఈఒప్పందాలలో కార్మిక సంక్షేమం, ఉద్యోగ భద్రత, మెరుగైన వేతన ఒప్పందాన్ని తీసుకువచ్చిన ఘన చరిత్ర ఐఎన్టీ యూసీకే ఉందని ఆయన అన్నారు. మెడికల్ విషయంలో ఐఎన్టీయూసీ చేసిన వేతన ఒప్పందాలే మెరుగైనవని కార్మికులు గుర్తు తెచ్చుకుంటున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా మంగళవారం ఐ ఎన్ టి యు సి జనరల్ బాడీసమావేశం భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశానికి రాష్ట్ర రెవి న్యూ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీఎమ్మెల్యేలు, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు గోనే రామారావు, ఐటిసి ఐఎన్టి యుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర రెడ్డి, ఐఎన్ టి యు సి నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత లోనే అర్హులందరికీ ఇందిరమ్మ భరోసా ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**కాంగ్రెస్తో కలిసి సిపిఐ డబల్ గేమ్ లు ఆడుతుంది**

**టిఆర్ఎస్ మండల కార్యదర్శి మొహమ్మద్ ఖయ్యూం**

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మొదటి విడత అర్హులందరి ఇందిరమ్మ ఇల్లు ఆత్మీయ భరోసా రైతు భరోసా పథకాలను మంజూరు చేయాలని టీఆర్ఎస్ మండల కార్యదర్శి మహమ్మద్ ఖయ్యూం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ప్రకటించినప్పుడు వాళ్లు ఆరు గ్యారంటీలు ఇవ్వలేరని సీపీఐ పార్టీకి తెలిసి కూడా ఒక ఎమ్మెల్యే సీటు కోసం సిపిఐ కాంగ్రెస్ తో కలసి పోటీ చేసి, మా వల్లనే టిఆర్ఎస్ ఓడిపోయిందని జనాల్లో చెప్పుకొని, కాంగ్రెస్ ను మేమే గెలిపించినాము అని జబ్బలు సర్చుకున్నారని ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదని ముందే సిపిఐ కి తెలిసినా, మాయమాటలతో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ప్రజలకు మేము ఇప్పిస్తామని చెప్పి ఒప్పందం చేసుకొని తర్వాత కాంగ్రెస్ సిపిఐ కలసి 6 గ్యారంటీల్ని అటగెక్కించారని ఆరోపించారు. సర్వేలన్నీ బోగస్ సర్వేలు అయితే లిస్టులన్ని బోగస్ లిస్టులు అయితే ఇందిరమ్మ కమిటీలో కాంగ్రెస్ సభ్యులుతో సిపిఐ సభ్యులు కూడా భాగస్వాములేనని రీ సర్వే చేయాలని ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో అర్థం కావట్లేదు అన్నారు సర్వే జరిగే టైంలో ఇందిరమ్మ కమిటీలు అధికారులతో పాటు ఇల్లు తిరిగి సర్వే చేయించిన సంగతి ప్రజలకు తెలుసునని. అర్హులు ఎక్కువమంది ఉండేసరికి ఇద్దరమ్మ ఇల్లు, ఇందరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వలేమని తెలిసి టిఆర్ఎస్ పార్టీ వాళ్లు, గ్రామ ప్రజలు కలిసి సిపిఐ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామసభలో నిలదీస్తారని ముందు జాగ్రత్తగా రెండు పార్టీలు కలిసి గ్రామసభలో గందరగోళం సృష్టించి ప్రజల్ని మభ్య పెట్టడం వెనుక ఆంతర్యం ఏమిటో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు గ్రామ సభలో నిలదీస్తే అర్హుల లిస్టు బయటికి రాకుండా సిపిఐ పార్టీ నాయకులు ఎందుకు అడ్డుపడ్డారని ప్రశ్నించారు? కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ఇవ్వలేదని తెలిసి ఆ అర్హుల లిస్టు బయటకు రాకుండా కావాలనే కొత్త డ్రామాకు తెర తీశారని. తమ పార్టీల ఉనికిని కాపాడుకోవడం కోసం సర్పంచ్ ఎలక్షన్ల కోసం రోడ్ బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని, ఈ రెండు పార్టీలు కలిసి ఆడుతున్న డ్రామాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని సమయం వచ్చినప్పుడు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



# ఉన్నత పదవులు అధిరోహించాలి





వైరాసూర్యమేజర్ న్యూస్ః-

వైరా మున్సిపల్ కౌన్సిలర్స్ లయన్స్ వనమా విశ్వేశ్వరరావు ముళ్లపాటి సీతారాములు మాదినేని సునీత కోఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణను లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన వాసవి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఘన ంగా సన్మానించారు ఈ సందర్భంగా లయన్స్ సీనియర్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కట్టా కృష్ణార్జున రావు మాట్లాడుతూ సోమ వారంతో ఐదు సంవత్సరాలు కౌన్సిలర్లుగా పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్నారని వార్డు ప్రజలు నమ్ముకుని గెలిపించిన ప్రజలకు ఎంతో సేవలు అందించారని తమ తమ వార్డులలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ప్రజలకు సహాయ సహకారాలు అందించి తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు అవినీతి ముద్ర లేకుండా ఐదు సంవ త్సరాలుగా కొనసాగారని ఆయన అన్నారు ఇదే స్ఫూర్తితో మున్ముందు కూడా ఉన్నత పదవులు అధిరోహించాలని కృష్ణమూర్తి ఆకాంక్షించారు సేవే పరమా వధిగా కొనసాగుతున్న లయన్స్ సభ్యులైన వీరిని అభినం దించారు అనంతరం సన్మాన గ్రహీతలు మాదినేని సునీత ముళ్ళపాటి సీతారా ములు వనమా విశ్వేశ్వర రావు మాట్లాడుతూ ఇంతకాలం సహకరించిన వార్డు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో వార్డు ప్రజల అందించిన తోడ్పాటు మరువలేనిదని కౌన్సిలర్లుగా గెలుపులో లయన్స్ క్లబ్ వైరా కూడా ముఖ్యపాత్ర వహించిందని క్లబ్ ద్వారా అందించిన సేవా కార్యక్రమాలు కూడా మాకు గెలుపుకు తోడ్పడ్డాయని వారన్నారు ఎల్లవేళలా ప్రజలకు సేవలు అందించటం లోని ముందుంటామని వారన్నారు ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మాజీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావ్ లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు నూకల శ్రీనివాసరావు ఏడు నూతల బుచ్చి రామారావు న ూకల ప్రసాదరావు సభ్యులు ఏపూరి రాజారావు కొల్లా రాంబాబు పులిక్రృ ష్ణార్జునరావు మాదినేని దుర్గ ప్రసాద్ రంగా సత్యనారాయణ షేక్ లాల్ అహ్మద్ వజినేపల్లి చక్రవర్తి పాల్గొని ఘనంగా సన్మానించారు.

## వైరామండల "కమ్మరుల"సమావేశం

వైరాసూర్యమేజర్ న్యూస్ః-



శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో వైరా మండల కుమ్మరుల సమావేశం: వైరా మండలంలో గుమ్మడిదల వెంకట నారాయణ ఆధ్వర్యంలో కుమ్మరుల ఐక్యతను చాటుతు కుమ్మరులు రాజకీయం గా ఎదుగుదలకు ప్రోత్సహించాలని రాబోయే గ్రామ ,మండల, మున్సిపాలిటీ ఎలక్షన్స్ లో కుమ్మరుల ప్రాతినిధ్యం పెరగాలని అదేవిధంగా కుమ్మరులు సమస్యలు తెలుసుకోని వాటిని పరిష్కరించే విధంగా ముందుకు వెళ్ళాలని .ముఖ్యంగా రాజకీయం చైతన్యం తీసుకురావాలని దానికి సంబంధించినా విధి విధానలు ద్వార ముందుకు వెళ్లి కుమ్మరుల ఐక్య తను పెంపోదించేలా మందుకు వెళ్ళాలని చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు సిలువేరు జనార్ధన్,దరిపల్లి చంద్రశేఖర్,చలిగంటి బిక్షం గటరు,దును9దరిపల్లి వీరబాబు ,కొల్లూ పరిశురాం,విలాసాగరం వెంకటేశ్వర్లు, కొత్త పల్లి వెంకటేశ్వర్లు, సంగేపు వేంకటేశ్వర్లు(యల్, ఐ,సి),కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ,ఇనాగంటి ప్రసాద్,సంగెపు కృష్ణ, ధరిపల్లి సాయి, గుడిమెట్ల రవి, విలాసాగారం నరేష్,కొత్తపల్లి నవీన్,దరిపల్లి మధు,విలాసాగరం సురేంద్ర తదితరులు పాల్గొని సమావేశం ని విజయవంతం చేశారు

## వైరస్ బారిన పడి బాయిలర్ కోళ్లు మృతి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...




వైరస్ సోకడంతో బాయిలర్ కోళ్ల మృతి చెందాయి. పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామంలోని బుడగ జంగాల కాలనీలో కొండపల్లి ఉప్ప స్వామి కోళ్ల ఫామ్ ఈజ్ కి తీసుకొని కోడి పిల్లల్ని పెంచుతున్నాడు. గత మూడు రోజుల నుండి కోళ్ల ఫారం లోని కోడి పిల్లలు వరుసగా చనిపోతుండడం, ఒక సోమవారం రోజే 2000 పైగా కోళ్లు మృతి చెందాయని మొత్తం నాలుగు వేలకు పైగా కోళ్లు ఇప్పటివరకు మృత్యు వాత చెందాయని రైతు ఉప్ప స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. వైరస్ బారిన పడి కోళ్లు మృతి చెందుతున్నట్లు వెటర్నరీ డాక్టర్ పరీక్షించి తెలిపారు. లక్ష రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టి కోళ్లు పెంచుతున్నామని వైరస్ బారిన పడి మొత్తం చనిపోయి తీవ్రంగా నష్టపోతున్నామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి యువకుడు మృతి

వైరా టౌన్(సూర్య న్యూస్):-



మండలంలోని గౌండ్లపాలెం సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి వైరా రిజర్వాయర్ ఎడమ కాలువలో పల్టీ కొట్టడంతో యువకుడు అక్కడికక్కడ మృతి చెందాడు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగులను గ్రామానికి చెందిన పూట వెంకటేశ్వరరావు (26) తన బంధువులు మట్ట వెంకటేశ్వరరావు, జిడుగు అయ్యప్పలతో కలిసి ఆదివారం అర్ధరాత్రి సొంత పనుల నిమిత్తం వేరు వేరు ద్విచక్ర వాహనాల మీద ఏనుకూరు మండలం సోమలగడ్డ గ్రామంలోని తమ బంధువుల ఇంటికి వెళ్తున్నారు. తోట వెంకటేశ్వరరావు వెళ్తున్న ద్విచక్ర వాహనానికి గౌండ్లపాలం గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద కుక్క అడ్డు రావడంతో వెంకటేశ్వరరావు కుక్కను తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కుడి వైపు ఉన్న రిజర్వాయర్ ఎడమ కాలువలో పల్టీ కొట్టింది. దాంతో వెంకటేశ్వరరావు తలకు కాలువ సైడ్ వాల్ బలంగా తలగడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తమతోపాటు వస్తున్న వెంకటేశ్వరరావు ఎంతకి రాకపోవడంతో వెతికిన బంధువులు వెంకటేశ్వర మృతదేహాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై ఎస్సై అంకెవరపు వంశీకృష్ణ భాగ్యరాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హాస్టళ్ళపై మండల అధికారుల పర్యవేక్షణ

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):



బోనకల్ లోని స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సోమవారం తహాసిల్దార్ అనిశెట్టి పున్నంచ ందర్, ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఎంఈఓ దామాల పుల్లయ్య లు సందర్శించి పరిసరాలను, తరగతి గదులతో పాటు వంట గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు శుద్ధమైన పౌష్టికాహారం అందివ్వాలని, వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే సదుపాయాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిర్ధవర్ లక్ష్మణ్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి తాసిల్దార్ ఘంటా ప్రతాప్

### - అందజేసిన ఖమ్మం జిల్లా కలెక్టర్




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై అవార్డును పెనుబల్లి మండల తహసిల్దార్ గంట ప్రతాప్ అందుకున్నారు. పెనుబల్లి మండల తాసిల్దారుగా తన సేవలను గుర్తించిన ఉన్నత అధికారులు 2024 సంవత్సర ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. నిరారంబరుగా, నిజాయితీపరుడుగా, సౌమ్యుడుగా, అజాతశత్రువుగా ప్రజలతో మమేకమై పార్టీలకు వర్గాలకు అతీతంగా పెనుబల్లి మండలం ప్రజలకు సేవలను అందిస్తూ పెనుబల్లి మండల ప్రజల మనలను పొందారు. జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డుని అందుకున్నారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఉత్తమ ఉద్యోగి అవార్డుని అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తాసిల్దార్ గంట ప్రతాప్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరెన్నోఉన్నత పదవులు చేపట్టి రాణించాలని ఆకాంక్షించారు.

## రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ......

### -హామీ ఇచ్చిన 24 గంటల లోపే నేరుగా రైతు ఖాతాలోకి డబ్బులు.....

చింతకాని సూర్య మేజర్ న్యూస్:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్ అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఖాతాలోకి నేరుగా రైతుభరోసా డబ్బులు జమ చేశారని అన్నారు. ఆదివారం రేపల్లెవాడ లో జరిగిన గ్రామసభలో 24 గంటలలో రైతులకు ఖాతాలోకి నేరుగా రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చి ఆ మాటను నిలుపుకున్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజుగా చూడటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని ఎప్పుడూ రైతుల పక్షాన ఉంటుందని ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దని అన్నారు. రైతు భరోసా డబ్బులు బ్యాంకులో జమ అయిన రైతుల ముఖాలలో ఆనందాలు ఆకాశాన్ని దాటాయి. రేపల్లెవాడ గ్రామంలో రైతులు రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క ఫోటోలకు పాలాభిషేకం చేశారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు చేస్తారని మడిపల్లి భాస్కర్ గౌడ్ అన్నారు.

## యుపిఎస్ విధానాన్ని ఉపసంహారణకు ప్రభుత్వం కృషి చేయాలి

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న యుపిఎస్ విధానాన్ని ఉపసంహరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ సోమవారం స్థానిక తహాసిల్దార్ కార్యాలయంలో పి ఆర్ టి యు ఆధ్వర్యంలో తహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇప్పటికే సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, తాజాగా కేంద్ర ప్రభుత్వం మరింత ఇబ్బందులకు గురిచేసే పింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని మండలాలలో తహాసిల్దార్ కు వినతి పత్రాలను అందజేస్తున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా నాయకులు రత్నకుమార్, కొమ్ము శ్రీనివాసరావు, సిహెచ్ రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి మద్దినేని వెంకటేశ్వరరావు, నాయకులు ఝాన్సీ రాణి, రవికిరణ్, రామారావు, రాజేష్, కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి....

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత తో పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన జి. మౌనిక తనకు సొంత ఇండ్లు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.కొణిజెర్ల మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన కుర్రా వీరభద్రం, సర్వేనెంబర్ 298/అ లో ఎకరం భూమి తన భార్య పేరు మీద రికార్డులలో నమోదయిందని, డిసెంబర్ 12, 2016న తన భార్య చనిపోయిందని, ఆ భూమి తన పేరుపై నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆ భూమిని ఇతరుల పేరిట మార్పిడి చేసి పట్టా పుస్తకం జారీ చేశారని, దీనిపై విచారణ జరిపి తప్పుడు పట్టాను రద్దుచేసి తన పేరు మీద పట్టా జారీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ వెంటనే విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలం రామానుజవరం గ్రామానికి చెందిన శీలం నరేందర్ రెడ్డి తమ గ్రామంలో గృహ నివాసాల మధ్య మొబైల్ టవర్ ఉందని, దీనిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మండల పంచాయతీ అధికారికి రాస్తూ ఈ అంశంపై గ్రామసభ నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు.పువ్వాడ నగర్ గ్రామానికి చెందిన షేక్ సాదిక్ పాషా తాను గతంలో ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించానని, తనకు గత డిసెంబర్ నెలలో మంత్రి పర్యటన సందర్భంగా గ్రామంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అధికారులకు ఆదేశించారని, తనకు ఇప్పటివరకు ఇండ్లు కేటాయించలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ఎస్సై గా పదోన్నతి పొందిన పోలీస్ అధికారిని అభినందించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని పలు పోలీస్ స్టేషన్లలో వివిధ హెూదాలలో భాధ్యతలు నిర్వహించి...ప్రస్తుతం కమా ఒడ్ కంట్రోల్ లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) గా భాధ్యతలు నిర్వహిస్తూ.. (ఎస్సై) సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది మహబూబాబాద్ కు బదిలీ పై వెళ్తున్న జి.కృష్ణరావు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్ ప్రసాద్ రావు అభినందించారు.

# పథకాలు అందరికీ అందాలి -బిజెపి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు అధ్యక్షతన పెనుబల్లి గ్రామంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో దోపిడి జరుగుతుందని అన్నారు. అర్హులకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు ఇళ్ళు మంజూరు చేసుకుంటున్నారు అని, రైతు భరోసా వర్షాకాలం, యాసంగి రెండు కలిసి రూ.12 వేలు -ఎకరాకు ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. భూమి లేని పేదవారికి 2023,2024 సంవత్సరాలలో ఉపాధి హామీలో కనీసం 20 రోజులు హాజరు ఉంటే ఇస్తామని షరతుతో నిరుపేదలకు ఆ పథకం అందకుండా చేస్తున్నారని అన్నారు. ప్రతీ మహిళకు రూ. 2500 అని ఎగనామం పెట్టారని, 3గ్యాస్ బండలు సంగతి మరిచిపోయారని, ఇది ప్రజా ప్రభుత్వం కాదని,



దరఖాస్తుల ప్రభుత్వం అని, తక్షణమే ఈ పథకాలు అన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు పేర్ల మహేష్, జిల్లా కమిటీ మెంబర్ ఒరుగంటి రాము, భవానీ శంకర్, వెంకట స్వామి, వెంకటేశ్వరరావు, నాగరాజు, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారులకు చిక్కిన లంచగొండి ఆఫీసర్

## -ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డుల విషయమై 2500 లంచం డిమాండ్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి మున్సిపాలిటీ 23 వ వార్డ్ అధికారిపై సోమవారం ఏసీబీ అధికారులు వలవేసి లంచగొండి అధికారిని అదుపులోకి తీసుకున్నారు. వివరాలకు వెళితే ప్రభుత్వం చేపట్టిన పథకాలలోని రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకునే అందుకు వస్తున్న అమాయక ప్రజల నుంచి మీకు త్వరగా రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని చెప్పి మాయమాటలు పలికి దరఖాస్తుదారుడి వద్ద నుండి 3000 డిమాండ్ చేయగా బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వారు పట్టణం లోని ఓ జ్యూస్ పాయింట్ వద్ద దరఖాస్తుదారుడు నుండి 2500 లంచంగా తీసుకుంటూ ఉండగా వినోద్ ను ఏసీబీ అధికారులు పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. ఈ వినోద్ స్థానిక మున్సిపాలిటీ 23వ వార్డ్ ఆఫీసర్ గా పని చేస్తున్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి

## -ఇల్లందు శాసనసభ్యులుకోరం కనకయ్య



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రజల అభివృద్ధి సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయమని పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉంటామని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. మంగళవారం కామేపల్లి రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, సీఎం సహాయ నిధి రిలీఫ్ ఫండ్ చెక్కులను శాసనసభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగా ల్లో దివాళ తీయించారని అందిన కాడికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు దోచుకుని తిన్నారని ఆరోపించారు. ఇది చాలదన్నట్లు ప్రభుత్వంపై అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత పాలకులు కుంభకోణాల్లో కూరకు పోయారని వారిని ఎవరు కాపాడలేరని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. త్వరలో బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, ఏవో తారా దేవి , ఎస్సై సాయి కుమార్, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం.కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ హనుమంతరావు, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గబ్రూ నాయక్, బావ్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, సునీత లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తే అహ్మద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డి సత్య నారాయణ,ఆర్ గోపిరెడ్డి, చల్లా మల్లయ్య, డి రామకృష్ణ, బి నరసింహ నాయక్, శీలం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే డాక్టర్ రాఘమయి తనిఖీ

## -వాటర్ ట్యాంక్, పైపులైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశం




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో పేషెంట్స్‌కి అందిస్తున్న చికిత్స సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని వైద్యులతో చర్చించి వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పలు రకాల రికార్డులను తనిఖీ చేశారు. నూతన వాటర్ ట్యాంక్, వాటర్ పైప్ల ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని మండల అధికారిని అన్నపూర్ణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రధాన వైద్యుడు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ అనిత, డాక్టర్ బి.యన్.రెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ స్రవంతి, డాక్టర్ విజ్ఞ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## -కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు, -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

## -నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు






**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)** ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని జిల్లా ఎస్ పీ రోహిత్ రాజు సూచించారు. సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాల న్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలపై దృష్టి సారించండి

## -అదనపు కలెక్టర్ వేణుగోపాల్







**కొత్తగూడెం కలెక్టరేట్ సూర్య మేజర్ న్యూస్**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాల య సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

ఈ సందర్భ ంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశి ంచారు. టేకులపల్లి మండలం ప్రగల్లపాడు గ్రామంలో లో నివసిస్తున్న భూక్య సుక్య తనకు సర్వేనెంబర్ 133 /146 లోగల 1.24 కుంటల భూమి తన తండ్రి హీరామల్ పేరు మీద పాస్ బుక్ ఉన్నదని, దానిని తన పేరు మీదకు మార్చుకొనేందుకు పలుమార్లు తాహసిల్దార్ కార్యాల యంలో దరఖాస్తు చేసి ఉన్నానని, ఈ సమస్యను పరిష్కరించి తన పేరు మీద పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్ కు ఎండర్స్ చేశారు. ములకలపల్లి మండలం చంద్రుకుంట గ్రామానికి చెందిన కోయ గిరిజనులు 40 కుటుంబాలు పోడు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని ప్రభుత్వం తమకు పోడు మీద హక్కు పత్రం కల్పించిందని, సంవత్సరానికి ఒక పంట మాత్రమే వేసి ప్రస్తుతం జీవనం కొనసాగిస్తున్నామని, తమకు బోర్లు, కరెంటు అనుమతిస్తే గ్రామస్తులం అందరం రెండు పంటల వ్యవసాయం చేస్తూ పిల్లల చదువులకు, అప్పులు తీర్చుకొనేందుకు ఉపయోగపడుతుందని చేసిన దరఖాస్తును పరిశీలించి తగిన చర్యల కోసం అటవీ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలంలో నవభారత్ గ్రామం గాంధీనగర్ కు చెందిన భూపతి ప్రమీల తన కుటుంబ సభ్యులతో కలిసి 5-4-193 నెంబర్ గల ఇంట్లో నివసిస్తున్నామని, గృహ జ్యోతి పథకానికి తాను దరఖాస్తు చేసుకోని ఉన్నానని, తనను గృహ జ్యోతి పథకనికి అర్హుంాలుగా చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగిన చర్యల కోసం విద్యుత్ శాఖ అధికారి ఎండార్స్ చేశారు. పాల్వంచ గాంధీనగర్, ఐదో వార్డు కు చెందిన అలవాల భారతమ్మ 50 సంవత్సరాలుగా 11-2-223 ఇంట్లో నివసిస్తున్నామని, ఇల్లు కురుస్తున్నందున ఇళ్ళు నిర్మించు కొనేందుకు, కూల్చివేసి ఇంటి నిర్మాణ అనుమతి కోసం మున్సిపల్ అధి కారులు సంప్రదించగా మున్సిపాలిటీ నుండి అధికారులు వచ్చి ఫోటోలు తీసుకొని వివరాలు కూడా తీసుకోవడం జరిగిందని అనుమతుల గురించి అడిగితే రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని ఇంటి నిర్మాణ అనుమతి లేకపోవడంతో తాను, తన భర్త, నలుగురు పిల్లలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితిలో ఉన్నామని, ఇదే విషయాన్ని మున్సి పాలిటీ వారికి కూడా తెలియజేయడం జరిగినదని, అయినా కానీ మాకు ఎటువంటి న్యాయం జరగలేదని, ఇంటి నిర్మాణం కోసం అనుమతులు ఇప్పించగలరని చేసిన దరఖాస్తు పరిశీలించి తగిన చర్యలు నిమిత్తం పంచాయతీ అధికారికి ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులపై జరిగిన దాడిని ఖండించిన టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )**
చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో జరిగిన గ్రామసభలో కొందరు కాంగ్రెస్ నాయకులు బీ ఆర్ ఎస్ నాయకులు మోహనరావు, కోడెం రవి లపై దాడి చేయడం పట్ల మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన మాట్లాడే అర్హత కలిగిన బిఆర్ఎస్ నాయకులపై సక్రమంగా పథకాలు అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీ దుండగులు దాడికి దిగడం హేయమైన చర్య అని అన్నారు. ఈ క్రమంలోనే టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న పది సంవత్సరాలలో ఎటువంటి అలజడులు అల్లర్లు జరగలేదని గుండా ఇజానికి తావే ఇవ్వలేదని ఉత్తుత్తి వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు చేసిన వాగ్దానాలను అమలు చేయటం చేతకాక దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కక్ష రాజకీయాలకు తెరలేపుతున్న కాంగ్రెస్ నాయకుల కదలికలను ప్రజలు గమనిస్తున్నారని సక్రమ పరిపాలనను ప్రజలకు అందించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం గుండాలను పెంచి పోషిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దిశలోనే టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కానీ నాయకులపై గాని ఎటువంటి హాని కలిగిన ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. అక్రమ దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలను తీసుకొని కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

## -సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

## -విధ్యానగర్లో గ్రామసమాఖ్య భవనం ప్రారంభం



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) -** మహిళలు ఆర్థికాభివృద్ధివైపు అడుగులు వేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. చుంచుపల్లి మండల పరిధిలోని విధ్యానగర్లో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన వెలుగు కిరణం గ్రామా సమాఖ్య కార్యాలయాన్ని సోమవారం అయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు వంటింటికే పరిమిత మయ్యే రోజులకు స్వస్తి పలకాలని సూచించారు. సమాఖ్య ద్వారా బ్యాంకు రుణాలు పొంది వ్యాపారాలవైపు అడు గులు వేయడం ద్వారా కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చుకొని కుటుం బానికి బాసటగా నిలవాల న్నారు. బ్యాంకులు సకాలంలో రుణాలు మంజూరు చేసి సంఖ్యలను ప్రోత్సహించాలని కోరారు. సమాఖ్య సౌకర్యార్థం భావన నిర్మాణానికి దాతలు ముందుకురావడం అభినంద నీయమన్నారు. స్థానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో నియోజకవర్గం అభివృద్ధి వైపు అడుగులు వేస్తో ందని, కూనంనేని చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలన్నారు. అనంతరం సమా ఖ్య సభ్యులు సాబీర్ పాషాను పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వాసిరెడ్డి మురళి, స్థానిక నాయకులు, దాతలు వర్ధన్ రావు, శ్యామ్, కృష్ణ, కృష్ణమూర్తి, నాగేశ్వర్ రావు, రాంబాబు, మని, రామకృష్ణ, ప్రభ, సామినేని రామారావు, మాగోరెడ్డి, రాణి, ప్రసాద్, వివిధ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



# నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

## - ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి...




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరుగుతుందని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ముఖ్యంగా ఇందిరమ్మ ఇంటి దరఖాస్తులపై గ్రామసభల్లో జనం కొంత అసహనానికి గురై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారని, ఇదంతా సర్వే తప్పుగా జరిగిందని రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని మండల వ్యాప్తంగా ప్రజలు ఆందోళన గురైనారని అసలు జరిగింది యాప్ ద్వారా చేసిన సర్వేలో గుడిసె, రేకులు, పెంకు ఇండ్లలో నివసించే వారి పేరు మాత్రమే ప్రస్తుతం ప్రకటించిన జాబితాలో వచ్చాయని కిరాయి ఇండ్లలో ఉండే వారి పేర్లు ఎందుకు రాలేదంటే వారు డాబాల వద్ద ఫోటోలు దిగడంతో వారి పేర్లు మొత్తం రెంటెడ్ జాబితాలో ఉన్నాయని వాటిని కూడా పరిగణలోకి తీసుకొని సొంత ఇంటి స్థలం ఉండి కిరాయికి ఉండే వారి జాబితాలో వారందరి పేర్లు వచ్చాయని తెలిపారు. అయితే కొంతమంది పేర్లు రేకుల షెడ్డు గుడిసెలలో ఉండే వారివి కూడా రాలేదని అవి ఎందుకు రాలేదంటే ప్రభుత్వం ఆదేశాల మేరకు వారి పేరున ఫోర్ వీలర్ వాహనం ఉన్న వారివి మాత్రమే మిస్ అయ్యాయని అలా ఏదో ఒక కారణంతోనే అవి ఆగాయని వివరించారు. ఇప్పటికి కూడా ముందుగా పేదలలో నిరుపేదలు, వితంతువులకు, వికలా ంగులకు, ఒంటరి మహిళలకు కిరాయి ఇండ్లలో నివసించే వారికి ప్రాధాన్యత ఉంటు ందని స్పష్టం చేశారు. ఇప్పుడు విడుదలైన జాబితాలలో ఇంకా పరిశీలించి పైన తెలిపిన కేటగిరీల వారికి మాత్రమే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ప్రజా పాలనలో మండల వ్యాప్తంగా మొత్తం 16,325 మంది దరఖాస్తులు ఇండ్ల కొరకు చేసుకోగా, మొదటి విడతలో 33 33మందితో విడుదల కాగా రెండవ జాబితా 938 మందితో విడుద లైందని తెలిపారు. మూడో లిస్ట్ కూడా ఉన్నతాధికారుల సూచన మేరకు పరిశీలించి విడుదల చేయడం జరుగుతుందని వివరించారు. దళారుల ను నమ్మి మోసపోవద్దని సందర్భంగా మండల ప్రజలకు సూచించారు..

# పరిమి రాఘవ కుమార్ అనారోగ్యంతో మృతి

## -నేత్ర నిధికి నేత్రాలు దానం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలం వి యం బంజర గ్రామానికి చెందిన పరిమి రాఘవకుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వి యం బంజరు వారు నేత్రదానం పై అవగాహన కల్పించి వారి నేత్రాలను సేకరించి ఖమ్మం నేత్రనిధి కి తరలించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ లయన్ యస్ కె అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ శ్రీధరాల సుబ్బారావు, క్లబ్ బాధ్యులు లయన్ నాళ్ళ జయరాం, లయన్ పెరుమాళ్ళ రామారావు, లయన్ బజ్జూరి నాగేశ్వరరావు, లయన్ యస్ అనంత్, లయన్ సుంకర సత్యనారాయణ, శీలం మాధవరెడ్డి, లయన్ అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు, లయన్ వనమా సత్యప్రసాద్, మిట్టపల్లి సత్యనారాయణ, మిట్టపల్లి నరేందర్, టెక్నీషియన్ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# డి నోవా సీడ్స్ వారి ఆధ్వర్యంలో మిరప తోటలో క్షేత్ర ప్రదర్శన

## - శ్రీ చరణ్ సీడ్స్ పాతర్లపాడు వారి సారధ్యంలో

## -ముఖ్యఅతిథిగా డీ నోవా సీడ్స్ ఎండి రమణా రెడ్డి మరియు గౌరవ అతిథులుగా రమేష్ రెడ్డి, నరెన్

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండలం పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో శ్రీ చరణ్ సీడ్స్ ప్రోపరేటర్ పులకాని ఉపేందర్ రెడ్డి మిర్చి తోటలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా డీ నోవా సీడ్స్ ఎండి రమణా రెడ్డి మరియు గౌరవ అతిథులుగా రమేష్ రెడ్డి, నరెన్, హాజరై మాట్లాడారు. డినోవా సీడ్స్ వారి ఆర్మీ1224 మిరప రకం రైతులను లాభాల బాటలో ఉంచేలా తోడ్పడుతుంది అన్నారు ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రోగనిరోధక మరియు తెగుళ్ళను తట్టుకొనే శక్తి కలిగి ఉండడం డినోవా సీడ్స్ విత్తనాల యొక్క ప్రత్యేకత. ఈ రకం ఏపుగా పెరిగి కాయ రంగు,పరిమాణం మొదటి కోత నుండి చివరి కోత వరకు ఒకే విధంగా ఉంటుంది. కాయ పరిమాణంతో పాటు గింజలు ఎక్కువగా ఉండటం వల్ల పంట దిగుబడి అధికంగా ఉంటుంది అని, నాణ్యమైన విత్తనాలు అందించడంలో డినోవా సీడ్స్ సంస్థ ఎప్పుడు ముందు ఉంటుందని పేర్కొన్నారు. రైతు శ్రీ చరణ్ సీడ్స్ ప్రొప్రైటర్ పులకాని ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ నేను వ్యాపారస్తుడిగా కంటే రైతుగా ఉండటానికే ఎక్కువ ఇష్టపడతాను అందువల్ల ఒక రైతుగా కొత్త రకం విత్తనాలను తన వ్యవసాయ పొలంలో సాగు చేసిన తర్వాత మంచి దిగుబడులు వస్తేనే ఆ విత్తనాన్ని వ్యాపారం చేయటానికి ఎంచుకుంటానని డినోవా సీడ్స్ వారి ఆర్మీ 1224 ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఈ విత్తనాన్ని ఎంచుకోవడం ద్వారా పెట్టుబడి వ్యాయం తగ్గడంతో పాటు అధిక దిగుబడి వచ్చే విధంగా రైతుకి ఎంతో భరోసాగా ఉంటుంది ప్రస్తుతం తాను సాగుచేసిన రెండు ఎకరాలలో ఎకరానికి 35 నుండి 40 కింటాలు వరకు దిగుబడి వస్తుందని ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో డినోవా సీడ్స్ కంపెనీ ఎంప్లాయ్ సతీష్ రెడ్డి మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఐదు సంవత్సరాలు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు:-దారెల్లి పవిత్ర

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**



స్థానిక పురపాలక సంఘ కౌన్సిలర్ గా బాధ్యతలు నిర్వహించడానికి తనకు సహకరించిన అధికారు లకు, పురపాలక సంఘ కార్మికులకు,వివిధ రాజ కీయ పార్టీల నాయకులకు, పోలీసులకు, మీడియా మిత్రులకు, కుటుంబ సభ్యులకు,స్నేహితులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని వైరా పురపాలక సంఘ 11వ వార్డు కౌన్సిలర్ దారెల్లి పవిత్ర అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌన్సిలర్ గా బాధ్యతలు చేపట్టి ప్రజలకు సేవలు అందించడం సంతృప్తిగా ఉందని,ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో మీరు అందించిన తోడ్పాటు ఎప్పటికీ మరువలేనిదని, వార్డులో ప్రతి సమస్యలకు పరిష్కారానికి కృషి చేశానని అన్నారు.ఐదు సంవత్సరాలు మీ బిడ్డలా ఆదరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని దారెల్లి పవిత్ర తెలిపారు.

# సమిష్టి కృషితోనే వైరా అభివృద్ధి

## -సూతకాని జైపాల్



**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

వైరా మున్సిపాలిటీ జిల్లాలోని ఆదర్శంగా తీర్చిదిద్దామని సూతకాని జైపాల్ అన్నారు. పాలకవర్గం పదవి కాలం పూర్తయిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 ఏళ్ల పదవీకాలంలో వివిధ అభివృద్ధి పనులు సమర్థవంతంగా పూర్తి చేసామని,గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా ఏర్పడగానే మొట్టమొదటి పాలకవర్గం వైరాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని,ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, మున్సిపాలిటీ ఏర్పాటైన సమయంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని దశలవారీగా పరిష్కరిస్తూ వచ్చామని అన్ని కాలనీల్లో సిసి రోడ్లు వేయించామని, ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ప్రజల రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, అభివృద్ధికి కౌన్సిలర్ సమిష్టిగా కృషి చేశారని ఆయన తెలిపారు.అనంతరం మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాల సహకరించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# శివరామయ్య శాస్త్రి మృతి పట్ల పలువురి నివాళి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :**

దేవులపల్లి శివరామయ్య శాస్త్రి అకాల మరణం ఎంతో కలచివేసిందని పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి కందాల విజయమ్మ అన్నారు. శివరామయ్య శాస్త్రి ఆదివారం అకాల మరణం పొందగా విషయం తెలుసుకున్న విజయమ్మ, కందాల పెద్ద కుమార్తె దీపిక కూసుమంచి మండల కేంద్రంలోని వారి స్వగృహంలో ఉంచిన శివరామయ్య శాస్త్రి పార్థివ దేహానికి సోమవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరామయ్య శాస్త్రి సేవలు మండల వ్యాప్తంగా ఎంతోమంది వినియోగించుకున్నారని తెలిపారు. కూసుమంచి ఈ పరిసర గ్రామాల ప్రజలందరి నూట పెద్దయ్య గారుగా ప్రశంస పొందారన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుమారులైన దేవులపల్లి శేషగిరిరావు, రమణ ను పరామర్శించి వారికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య,నెలకొండపల్లి అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్,ఉమేష్, వద్ధ్యా బాలకృష్ణ, అలివేలమ్మ,నూకల మల్లయ్య,గోపే రాము, తంగెళ్ళ బుచ్చిబాబు,కట్ల నాగేశ్వరావు,కొండపల్లి సతీష్, అర్వపల్లి ఉపేందర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవకు ప్రశంసలు

-కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్  చేత ప్రశంసా పత్రం అందుకున్న తిరుమలాయపాలెం  మండలాధికారులు
-ఉద్యోగ విధుల్లో భాగంగా అత్యుత్తమ పనితీరు, అంకితభావం కనబర్చిన అధికారికరులకు గుర్తింపు దక్కింది.
-ఉద్యోగ విధుల్లో భాగంగా అత్యుత్తమ పనితీరు, అంకితభావం కనబర్చిన అధికారికి గుర్తింపు దక్కింది.





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండల అధికారులు జిల్లా కలెక్టర్ ముజామ్మి ల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్  నుంచి ఆదివారం ప్రశంస పత్రాలు అందుకున్నారు. తిరుమలాయపాలెం మండల ఎస్ ఐ కూచుపూడి జగదీష్, ఏపీఓ నరసింహారావు, ఇందిరా క్రాంతి పథకం  ఏపీఎం కొట్టే వెంకటేశ్వర్లు ,టెక్నికల్, అసిస్టెంట్ మనోహర్.ఉత్తమంగా విధులు నిర్వహించినందుకు గాను ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం లభించడం నిర్వర్తించిన విధులకు గుర్తింపు దక్కినట్లు అయిందన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. తమకు ప్రశంసా పత్రం అందేందుకు జిల్లాస్థాయి, మండల స్థాయి, తమ సహా సిబ్బంది సైతం తోడ్పాటున అందించారని పేర్కొన్నారు. ఈ ప్రశంసా పత్రం అందుకోవడం తమ యొక్క బాధ్యతను మరింత పెంపొందించింది అన్నారు. ప్రశంసా పత్రం అందుకున్న అధికారులకు మండల ప్రజలు, రాజకీయ నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరోగ్య మిషన్ కళా జాతర

### – సాంస్కృతిక కళా ప్రదర్శనలతో పలు వ్యాధులపై అవగాహన



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాలతో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలపై కళా జాతర కార్యక్రమం పెనుబల్లి మండలంలో నిర్వహించారు. పెనుబల్లి మండలంలో సోమ వారం లంకాసాగర్ పిహెచ్సి పరిధిలోని బ్రహ్మలకుంట, కారాయి గూడెం, లంకసాగర్ గ్రామాలలో సతీష్, పుల్లారావుకళా బృందంచే జానపద ప్రదర్శనలతో మాతా శిశు ఆరోగ్యం, 102 వాహనాల ప్రాముఖ్యత, పరిసరాల పరిశుభ్రత, ఎయిడ్స్, ఇతర రుగ్మతల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే విధంగా గ్రామాలలో సాంస్కృతిక కార్యక్రమాలతో కళా జాతర నిర్వహించి అవగాహన కల్పించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనేక రకాల వ్యాధుల పట్ల ప్రజలను చైతన్యపరిచి ముందస్తు జాగ్రత్తలు వైద్య ఆరోగ్యశాఖ అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ శ్రీనివాస రావు, సూపర్వైజర్ పొట్టెమ్మ, ఎంఎల్ హెచ్ పీస్ పుల్లమ్మ, లికిత, ఏఎన్ఎంలు కుమారి, వెంకట నరసమ్మ, ఆశాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై జరిగిన దాడిని ఖండించిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామం నందు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 4 పథకాలను అమలు చేయడానికి నిన్న ఏర్పాటు చేసిన సభ లో బెండలపాడు గ్రామం కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కోడెం రవి పై కాంగ్రెస్ పార్టీ వారు దాడి చేయగా, తన తలకు బలమైన గాయం కాగా ఖమ్మం కార్తీక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు రవి ని చేర్పించారు..ఎమ్మెల్సీ &ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, కొడెం రవిని మరియు తన కుటుంబ సభ్యులను హాస్పిటల్ నందు పరామర్శించారు, బిఆర్ఎస్ పార్టీ తరఫున తన పై జరిగిన దాడికి,  న్యాయం జరిగేవరకు పోరాడతామని హామీ ఇచ్చినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో నిన్న జరిగిన ప్రభుత్వ సభ నందు, ఇటువంటి దాడి జరగటం చాలా సిగ్గుచేటు, కాంగ్రెస్ గుండాల దృశ్చర్యను బిఆర్ఎస్ పార్టీ ఖండిస్తుంది, ఈ దాడి చేయుటలో ఉన్న ప్రతి ఒక్కరి పై శిక్ష పడేలా మేము చూస్తాం, అలానే కోడెం రవికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది, అని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ శాసనస భ్యులు మెచ్చ నాగేశ్వరరావు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మేడ మోహన్ రావు, తదితర అశ్వరావుపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### –వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్




**వైరాసూర్యమేజర్ న్యూస్ః**
పాఠశాల బస్సు డ్రైవర్లు రహదారి భద్రత నియమాలను పాటించాలని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ అన్నారు. సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాల లోభాగంగాపినపాక డాన్ బోస్కో పాఠశాలలో బస్సు డ్రైవర్లకు విద్యార్థులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ బస్సు డ్రైవర్లు ప్రతిరోజు వాహనాలను ఫిట్నెస్ సరి చూసుకోవాలని అన్నారు. అతివేగంగా బస్సులను నడపటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వేగంగా నడపవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు. విద్యార్థులు బస్సులో ఉన్నప్పుడు తలకాయ, చేతులు, బయటపెట్టరాదని సూచించారు ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర కానిస్టేబుల్ యన్. అశోక్ మరియు డాన్ బోస్కో స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం ఓ వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నల్లమోతు నాగేశ్వరరావు కిరాణా షాప్ తో పాటు బెల్ట్ షాప్ నడుపుతున్నాడు. గణతంత్ర దినోత్సవం రోజున మద్యం అమ్మకాలు జరుపుతున్నాడని గ్రామంలో కొందరు మధిర ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సిబ్బంది తనిఖీలు చేయగా మద్యం దొరకకపోవడంతో వెళ్లిపోయారు. మరుసటి రోజు కూడా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని మరోసారి గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో ఖమ్మం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మరల తనిఖీలు చేశారు ఈ క్రమంలో కొన్ని మద్యం సీసాలు దొరికాయి. తనిఖీలు చేస్తున్న క్రమంలో ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండడంతో పాటు గ్రామంలో పలువురు బెల్ట్ షాపులు నడుపుతున్న వారిని వదిలేసి తననే లక్ష్యంగా చేసి వరుసగా ఫిర్యాదులు, తనిఖీలు చేస్తున్నారని మనస్తాపం చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధిత వ్యక్తిని 108 వాహనం ద్వారా ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మిట్టపల్లి కిరణ్ కుమార్‌కు సన్మానం..!

### – ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించిన వైరా బి ఆర్ఎస్ శ్రేణులు



**వైరాసూర్యమేజర్ న్యూస్ః–**
వైరా ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ కు వైరా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.. వైరా వాసవి కళ్యాణ మండపంలో బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన కౌన్సిలర్లు పదవి కాలం పూర్తవటంతో వారిని ఘనంగా సన్మానించుకున్నారు.. ఈ సందర్భంగా ఇటీవల ఆర్యవైశ్య ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన యువకుడు మిట్టపల్లి కిరణ్ కుమార్ కు ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించారు.. ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్య పెద్దలు వనమ విశ్వేశ్వరరావు ఆశీస్సులతో  అత్యధిక మెజార్టీతో విజయం సాధించానని.. పేర్కొన్నారు.. నన్ను గుర్తించి.. నాపై నమ్మకంతో. నా వెంటే ఉంటూ... నన్ను సన్మానించడం ద్వారా .. నా బాధ్యతను  మరింత గుర్తుచేసిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. వైరా పట్టణ బిఆర్ఎస్  పార్టీ అధ్యక్షులు మద్దెల  రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైరా పట్టణ, మండల   బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

# టీజీ టీడబ్ల్యూ టియు యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రమైన బూర్గంపాడులో సోమవారం టీజీ టీడబ్ల్యూ టి యు యూనియన్ క్యాలెండర్లను యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తేజవత్ మోహన్ లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి సమస్యలను పరిష్కరించే విషయంలో తాను ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# గంజాయి డ్రగ్స్ వ్యాపార గూఢచార వ్యవస్థను నియంత్రించాలి

## పివైఎల్ - పి డి ఎస్ యు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ఏజెన్సీ ప్రాంతాలను సైతం కబిలిస్తున్న గంజాయి ,డ్రగ్స్ వ్యాపార మూలాలను నియంత్రించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వి డిమాండ్ చేశారు. సోమవారం గుండాల మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ పదార్థాల నియంత్రణ అధికారుల బాధ్యత రాహిత్యం, నిర్లక్ష్యం కారణంగా మత్తు పదార్థాల వ్యాపారి కరణ పెరిగిపోయి యదేచ్ఛగా గ్రామాలలో గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు చక్కెరలు కొడుతున్నాయని వారు తెలిపారు. అయినా నియంత్రించే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలు సేవించిన యువకుల ప్రాణాలు గాలిలో కలిసిపోయి కుటుంబాలు రోడ్డున పడుతుంటే వ్యాపారులు మాత్రం లక్షల రూపాయలు అక్రమ సంపాదన గడిస్తూ సమాజ వినాశనానికి పాల్పడుతున్నారని అన్నారు గంజాయి, డ్రగ్స్ తీసుకున్న యువకులు వ్యక్తిగతంగా నష్టపోతు విచక్షణ కోల్పోయి మహిళల మీద దాడులు, అత్యాచారాలకు ఉసిగొల్పే ప్రేరేపితంగా మారిన ప్రమాదకర పరిస్థితిని నియంత్రించేందుకు పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు .మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన అమాయకులను జైల్లో వేయడం కాదని, మూలాలను అంతమొందించే ప్రక్రియకు సంబంధిత అధికారులు పూనుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం ఇల్లందు డివిజన్ కార్యదర్శి సనప కుమార్, పి వై ఎల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పూనెం మంగయ్య, వూకె శ్రావణ్, పివైఎల్ మండల నాయకులు కుంజా నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# జూలూరుపాడు మండల టిఎస్ టిటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా సీతారాములు,ప్రధాన కార్యదర్శిగా హనుమ ఏకగ్రీవం

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో మండల టిఎస్ టీటీఎఫ్ అధ్యక్షులుగా గుగులోత్ సీతారాములు ప్రధాన కార్యదర్శి ధారావత్ హనుమ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఎస్ టిటిఎఫ్ అధ్యక్షులు భూక్య మోహన్ రాథోడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రాములు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయులకు పిఆర్సిని ప్రకటించాలని కోరారు. జిఓఎంఎస్ 317 బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ చౌహాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లోని ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రులకు పెన్షన్ విధానాన్ని అమలు చెయ్యాలని,సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని కోరారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా బాబూలాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు అనారోగ్యం బారిన పడితే వారికి నగదు రహితంగా చికిత్సను అందించాలని,ఉద్యోగుల భాగస్వామ్యంతో హెల్త్ బోర్డు ను ఏర్పాటు చేసి తద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులకు అవసరమైన చికిత్సలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. టిఎస్ టిటిఎఫ్ జూలూరుపాడు మండల నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా గుగులోత్ సీతారాములు,ప్రధాన కార్యదర్శిగా ధరావత్ హనుమ,కోశాధికారి జరుపుల కృష్ణ,మండల గౌరవ అధ్యక్షుడిగా బానోత్ కృష్ణ,మండల మహిళా అధ్యక్షురాలుగా ధరావత్ స్వరూపారాణి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాణోత్ శ్రీను నాయక్,జిల్లా కార్యదర్శి నేతాజీ, శంకర్, వీరయ్య, గోపాల్, శ్రీను, పెంటయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.




# బెండాల పాడు ఘటనను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు

## బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకుల దాడి సరైనది కాదు

## మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులపై దాడులు చేయడం సరైన పద్ధతి కాదని మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎన్నడూ చూడని కొత్త పద్ధతులు చూస్తున్నామని, గడిచిన పది సంవత్సరాల పాలనలో ప్రశాంతంగా ఉన్న అశ్వారావుపేటలో రక్తపు రాజకీయం కాంగ్రెస్ నాయకులు నేర్పుతున్నారని విమర్శించారు. సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయటం కూడా నేరమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి దానికి 10 సంవత్సరాల్లో మీరు ఏమి చేసారు అని అడుగుతున్నారు. గత ప్రభుత్వం ఏమి చేయకుండానే మొన్న మూసి దగ్గర ఖాళీ చేసిన నిర్వాసితులకు ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇళ్ళు కెసిఆర్ కట్టించిన ఇళ్ళు కాదా అని అన్నారు. వీటిని కూడా మీ ప్రభుత్వం కట్టించినట్టు మీరు చెప్పుకుంటున్నారు కానీ ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారనీ అన్నారు. అధికారమే శాశ్వతం కాదనీ ముందు ఇచ్చిన మాట ప్రకారం 6 పథకాలు అర్హులైన అందరకి అందజేయాలని, అలానే ఇలాంటి దాడికి పాల్పడ్డ వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరల కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేసిన ఎటువంటి దాడికి దిగిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్‌రావు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు. సంపూర్ణ, జుజ్జూరపు శ్రీరామమూర్తి, చిప్పనపల్లి బజారయ్య, తాళం సూరి, మోటూరి మోహన్, చరణ్, తగరం హరి తదితరులు పాల్గొన్నారు.



# వ్యాసరచన పోటీలో ఉమ్మడి జిల్లా ప్రథమ విజేత ఇల్లందు సరస్వతీ విద్యాలయం విద్యార్థులు : డాక్టర్ సతీష్ ఖండేల్వాల్

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** "అవినీతి నిర్మూలన విద్యార్థులు చేయవలసిన కృషి" పై అఖిల భారతీయ మాజీ కమిషనర్ బాబా హరి దేవ్ సింగ్ విచార్ మంచ్ ఢిల్లీ జాతీయ అధ్యక్షుడు జితేంద్ర ప్రతాప్ సింగ్ నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సంఘసంస్కర్త పర్యావరణ సామాజికవేత్త గాయత్రి పరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాసరచన పోటీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని శ్రీ సరస్వతి విద్యాలయం విద్యార్థులు ఉత్తమ ప్రథమ స్థానం పొందినందుకు జాతీయ పర్వదినం గణతంత్ర దినోత్సవ రోజు పాఠశాల కరస్పాండెంట్ నామ సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు కే. వెంకట నరసయ్య ఉపాధ్యాయులు ఎండి అబ్దుల్ నయీమ్ లకు జ్ఞాపికల తొ పాటు యుగ్ నిర్మాణ్ సాహిత్యం అందజేశామని డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ ఈ పోటీలు భవిష్యత్తులోనూ కూడా కొనసాగుతాయని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ నామ సుధాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిర్వహించిన ఈ వ్యాసా రాసిన పోటీలో శ్రీ సరస్వతీ విద్యాలయం విద్యార్థులు ఉమ్మడి జిల్లాలో ప్రథమ స్థానం పొందినందుకు పిల్లల్ని అభినందిస్తున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టి బి జి కె ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం కొత్తగూడెం ఏరియా,కార్పోరేట్ ఏరియా యూనియన్ ఆఫీస్ రామవరం టి బి జి కె ఎస్ కార్యాలయం , పీవీ కె, జి కె ఓ సి లలో జెండా ఆవిష్కరించారు .ఈ కార్యక్రమానికి ముక్య అతిధులుగా టి బి జి కె ఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరబద్రం ,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ,విజయ్ కుమార్, రాజ్ కుమార్,కార్పొరేట్ బ్రాంచి సెక్రటరీ శివకుమార్ , సెంట్రల్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ సూరజ్ , సివిల్ డిపార్ట్ మెంట్ పిట్ సెక్రటరీ సూర్యనారాయణ ,ఎస్ పిసి పిట్ సెక్రటరీ కుమార్ ,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ అమరేందర్, మరియు అహరోన్ ,తిరుపతి,రమేష్ ,టి బి జి కే స్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .



# ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేని నేషనల్ పెన్షన్ స్కీమ్ వద్దని ఉపాధ్యాయ సంఘాల వినతి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేని నేషనల్ పెన్షన్ స్కీమ్ లో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1 నుండి ప్రవేశ పెట్టారని, భద్రత లేని ఈ సిపిఎస్ విధానాన్ని దేశవ్యాప్తంగా ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారని, దీని దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఏదో కంటితుడుపు చర్యగా కొన్ని మెరుగులు అద్ది పాత పెన్షన్ పోలి ఉండేలా చూసి తమ ఉద్యోగులకు 01.04.2025 నుండి యూపిఎస్ (ఏకీకృత పెన్షన్ స్కీమ్)ను అమలు చేయనున్నందున అదే విధంగా రాష్ట్రాలను ఈస్కీమ్ ను అమలు చేయమని కోరే అవకాశం ఉందని అది వద్దని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం టేకులపల్లి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన పీఎఫ్ ఆర్డీఏ మరొక్కసారి రాష్ట్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు ఏ విధమైన పెన్షన్ విధానాన్ని ఎంపిక చేసుకుంటారని ఆప్షన్ కోరగా సిపిఎస్ విధానం నుండి వైదొలగటానికి అవకాశం వచ్చినప్పటికీ నాటి తెలంగాణ ప్రభుత్వం 28 జీవో ద్వారా సిపిఎస్ విధానాన్ని కొనసాగించి ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందని వివరించారు. సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, ఛత్తీస్గఢ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని తెలిపారు. రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విదంగా ప్రభుత్వానికి తెలియజేయాలని మీద్వార మనవి చేస్తున్నాము. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి. యం. విజయనిర్మల, జిల్లా ఉపాధ్యక్షులు టి. రవీందర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి. జి. మోతిలాల్ , బి. రమేష్ బాబు , ఉపాధ్యక్షులు ఎం. రమణ, నాయకులు పన్నాలాల్, నాగు నాయక్, స్వామి, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com

మంగళవారం 28, జనవరి 2025

## జటంగి వెంకన్న (జెకె)ఆశయాల సాధనకై పోరాడటమే నిజమైన నివాళి - ఎండి రాశుద్దిన్, కొక్కు సారంగ పాని



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** విప్లవ వేగుచుక్క నిరాడంబరుడు జటంగి వెంకన్న(జేకే) ఆశయాల సాధనకై పోరాటమే మనం అర్పించే నిజమైన నివాళి అని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్,జిల్లా అధ్యక్షుల కొక్కు సారంగపాణి అన్నారు.సోమవారం ఇల్లెందు మండల పరిధిలోని చల్ల సముద్రం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అమరుడు కామ్రేడ్ జటంగి వెంకన్న(జేకే)సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు.జటంగి వెంకన్న పోలారంలో గ్రామపంచాయతీ కరోబారుగా విధులు నిర్వహిస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ స్థాపనలో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు.తన అంగ వైకల్యాన్ని లెక్కచేయకుండా నిత్యం యూనియన్ అభివృద్ధి కోసం,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేశాడని అన్నారు.గత సంవత్సరం జేఏసీ నిర్వహించిన సమ్మెలో కార్మికులను సమ్మెలో నిలబెట్టడానికి తీవ్రంగా కృషి చేశారని అన్నారు.తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు రామళ్ల మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అమరుడు జటంగి వెంకన్న చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రామకృష్ణ,కుంజ శ్రీను,ఈసాల రంజిత్, వెంకటేశ్వర్లు,రాజు, తొండల సర్వయ్య, కునుసోత్ వెంకన్న, రుద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## దళిత జాతి గౌరవానికి ప్రతీక మందా కృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారం..

### జిల్లా దిశ కమిటీ సభ్యురాలు సొంగా ఏసు మణి



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )-** దళిత జాతి ఉద్యమ నాయకుడు, దళిత జాతి ముద్దుబిడ్డ మందా కృష్ణ మాదిగ కు ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ఇచ్చి గౌరవించడం దళిత జాతి గౌరవానికి ప్రతికఅని జిల్లా దిశ కమిటీ సభ్యురాలు, మండల మహిళా సంఘం నాయకురాలు సొంగా ఏసు మణి అన్నారు అణగారిన వర్గాల దళితుల ఆత్మగౌరవం కోసం ఎనలేని పోరాటాలు నిర్వహించి హక్కుల కోసం ఉద్యమాలు చేసిన మహా నాయకుడు మందా కృష్ణ మాదిగ కు పద్మశ్రీ గౌరవ లభించడం ప్రతి ఒక్కరి గౌరవంగా భావించాలని అన్నారు గత 30 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో న్యాయం కోసం అలుపెరగని పోరాటాలు చేసిన ఆయన సొంతమన్నారు ఇటువంటి నిస్వార్ధ దళిత నాయకుడికి చంద్రునికో నూలు పోగుల పద్మశ్రీ వివరించడం హర్షనీయమని అన్నారు.

## విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు అందజేత..

### భద్రాద్రి జిల్లా లో ముగ్గురు ఎంపిక






**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) -**తెలంగాణ ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం లో భాగంగా ఈ ఏడాది ఆగష్టు లో వివిధ ప్రాంతాలకు చెందిన వారు తమ ప్రాజెక్టు లను ఆన్ లైన్లో ప్రదర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 48 మంది ఎంపికయ్యారు. వీరిలో ముగ్గురు భద్రాద్రి జిల్లా నుంచి ఎంపిక కావడం విశేషం. చంద్రుగొండ మండలం పోకలగూడెం జడ్పీ స్కూల్ లో పదవతరగతి చదువుతున్న గుండా ప్రణీత్, హౌస్ క్లీనర్ ప్రాజెక్టు, ఎనిమిదవ తరగతి చదువుతున్న గుండా నిశాంత్ క్లోత్ డ్రయర్, (బట్టలు ఆరబెట్టే యంత్రం ) తయారు చేసి పంపగా విలేజ్ ఇన్నోవేటర్ అవార్డు కు ఎంపికయ్యారు. వీరితో పాటు పాల్వంచ మండలానికి చెందిన ఎం డి సమీల్లాహ్ ఎంపికయినట్లు వారు తెలిపారు.. వీరికి ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పంచాయతీ సెక్రెటరీ పోలూరి నాగేశ్వరావు అవార్డు అందజేసి అభినందించారు.. ఒకే ఇంట్లో ఇద్దరు అన్నదమ్ములు అవార్డు గెలుచుకోవడం పట్ల, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## మణుగూరు రికార్డు అసిస్టెంట్‌కు ఉత్తమ అవార్డు

### కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్న గంటా వెంకటేశ్వర్లు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్ )-** తాహసిల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ పనిచేస్తున్న అన్నారం గ్రామానికి చెందిన గంటా వెంకటేశ్వర్లు విధి నిర్వహణలో ప్రజలకు రైతులకు అందించిన సేవలకు గాను ఉత్తమ అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదగా ఆయన ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గతంలో 86 వరదల సమయంలో సేవలకు గాను ఆయన తండ్రికి కూడా అవార్డు అప్పటి కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.

## నేషనల్ లెవెల్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో గెలుపొందిన జి.నిఖిత



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-** నేషనల్ లెవెల్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో గెలుపొందిన జి.నిఖిత ను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సోమవారం తన కార్యాలయంలో సన్మానించారు . అండర్ 17 నేషనల్ లెవెల్ సాఫ్ట్ బాల్ క్రీడలో గెలుపొందిన టీం సభ్యురాలైన జి నిఖిత, జడ్పీహెచ్ఎస్ రుద్రంపూర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతూ క్రీడల యందు ఆసక్తితో డిసెంబర్ నెలలో డిసెంబర్ లో నిజామాబాదులో జరిగిన ఎస్ జి ఎఫ్ 68వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ వాల్ క్రీడల నందు పాల్గొని తెలంగాణ రాష్ట్ర తరపున ప్రాతినిధ్యం వహించుటకు 28వ ఎస్ జి ఎఫ్ ఐ జాతీయ స్థాయిలో జరిగే సాఫ్ట్ బాల్ క్రీడా పోటీ లో పాల్గొని ఒడిస్సా పై ఐదు మూడు తేడాతో తెలంగాణ జట్టు గెలిపించటం జరిగింది . జట్టులో సభ్యురాలుగా కుమారి జి.నిఖిత ఉండడం ఎంతో గర్వకారణం అని షాలేం రాజుపేర్కొన్నారు .తనను స్ఫూర్తిగా తీసుకొని స్కూల్ విద్యార్థులు, క్రీడాకారులు ఇతర క్రీడలను పాల్గొని వారి తల్లిదండ్రులకు, పాఠశాలలకు జిల్లా, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ప్రముఖులు అభినందనలు తెలిపారు .

## ఇల్లందు మున్సిపల్ ప్రత్యేక అధికారిగా విద్యా చందన



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మున్సిపాలిటీ పాలకవర్గ పదవీకాలం ఈనెల 26 తో ముగియడంతో ప్రభుత్వం అదనపు కలెక్టర్ విద్యా చందనను ప్రత్యేక అధికారిగా నియమించింది.

## నిరంతరం పోరాడిన జటంగి వెంకన్నకు ఘన నివాళి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** గ్రామపంచాయతీ కార్మికుల హక్కులు, సౌకర్యాల కోసం నిరంతరం పోరాడిన జటంగి. వెంకన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సోమవారము నివాళులర్పించినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు.ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర నాయకులు ఎండి రాశుద్దిన్ ,డి ప్రసాద్ లు,తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి లో మండల అధ్యక్షులు మూడు బిచ్చు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో మాట్లాడారు. కార్మికుల కు రావలసిన హక్కులు, సౌకర్యాలపై, గ్రామపంచాయతీ కార్మికులను, ఐక్యం చేశాడని ,వారిని సంఘటిత పరిచి వారి సమస్యలపై పోరికేక వినిపించాడని అన్నారు. జే కే గ్రామ పంచాయతీ కార్మికుడిగా కొనసాగుతూ ,ఆ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ,జిల్లా అధ్యక్షుడిగా ,బాధ్యతలు నిర్వహించారని ,నిరంతరం కార్మికుల సమస్యలపై, తను కార్మికులను చైతన్యవంతం చేశాడని అన్నారు .జే కే లేని లోటు తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కు ,వారి కుటుంబానికి తీవ్రమైన లోటని అన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు మండల అధ్యక్ష ,కార్యదర్శులు మూడు బిచ్చు ,ఈసం మహేష్ ,నాయకులు కత్తుల ఎర్రయ్య,తార్యా ,లింగ, ఉదయ్ ,భాస్కర్ ,రాజేందర్ ,సంపత్ ,బాబు,లక్ష్మయ్య, చందు,బోడ మంచా,శంకర్ ,నరసయ్య ,సైదులు, దుర్గ, పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నమస్కృతి" అమ్మానాన్నలకు అంకితం

### గురుదేవ్ ప్రదానోపాద్యాయులు గిరిప్రసాద్






**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) :** పిల్లలకు తొలి పలుకులు, బుడిబుడి అడుగులు నేర్పిన మొదటి గురువులు తల్లి తండ్రులేనని గురుదేవ్ విద్యాలయం ప్రదానోపాద్యాయులు హెచ్ జి వి ప్రసాద్ అన్నారు. విద్యార్థుల తల్లితండ్రులకు అంకితమిస్తూ పాఠశాల ఆవరణలో మూడురోజుల పాటు "నమస్కృతి" పేరిట సాగిన వార్షికోత్సవ సంబరాలు సోమవారం ముగిసాయి. మూడవ రోజు కార్యక్రమాలు పాత్రికేయ బృందం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం పాత్రికేయులను ఘనంగా సత్కరించారు. ముగింపు కార్యక్రమంలో ప్రదానోపాద్యాయులు హెచ్ జి వి ప్రసాద్ విద్యార్థులు, తల్లితండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. పిల్లల బంగారు భవిష్యత్ కొరకు అహర్నిశలు శ్రమిస్తూ జీవితాలను అంకితం చేసే తల్లితండ్రుల త్యాగానికి గుర్తుగా "నమస్కృతి" పేరుతో వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం అమ్మనాన్నలకు అంకితమిస్తున్నట్లు హర్షద్వానాల నడుమ ప్రకటించారు.పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేలా చేసి వారిలో ఉన్న భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యం పెంపొందించడం తమ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు. అందుకే కార్యక్రమంను వ్యయప్రయాసలకోర్చి మూడు రోజుల పాటు నిర్వహించినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు సమయాన్ని కేటాయించిన తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలియ చేసారు. చివరిరోజు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలకు నృత్యాలు, రైతులు పడే కష్టం, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు,మానవ చర్యల వల్ల సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాల గురించి నృత్యాలు, మైమ్ లతో చక్కటి ప్రదర్శనలు ఇచ్చారు.సాంప్రదాయ నృత్యాలు, బంజారా పాటలకు చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి.కార్యక్రమంలో పాఠశాల ఎకడమిక్ కోఆర్డినేటర్ మల్లాది సుబ్రహ్మణ్యం, జి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లంబాడీ హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ అడ్వైజర్‌గా ధరావత్ రాధాకృష్ణ నియమకం



**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ ) –** లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో లంబాడీ హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ అడ్వైజర్ గా న్యాయవాది ధరావత్ రాధాకృష్ణ గా నియమిస్తూ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ నియామక పత్రం అందిచారు. ఈ సందర్భంగా ధరావత్ రాధాకృష్ణ మాట్లాడుతూ గిరిజన తెగల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసేస్తానని పేర్కొన్నారు లంబాడీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ ,న్యాయవాది రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,చందర్ నాయక్, జాతీయ,రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## సాయిల శేషమ్మ చిత్రపటానికి వెంకటరెడ్డి నివాళి



**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్ )–** మండలంలోని వెంగన్నపాలెం గ్రామంకి చెందిన సాయిల శేషమ్మ ఇటీవల మరణించారు. ఆమె కుటుంబ సభ్యులు సోమవారం వారి నివాసంలో దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. దశదిన కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరై శేషమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,దుద్దుకురి నరసింహారావు,సిరంశెట్టి భూపతిరావు,గుంటగ నరసింహారావు,యలమద్ది కామేశ్వరరావు, జవ్వాజి వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు,నరసింహారావు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

### ఘనంగా నక్షత్ర నాల్గవ జన్మదిన వేడుకలు

### యోగ ధ్యాన సెంటర్లో అన్నదాన వితరణ ...



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్ ) –** కే టి పి ఎస్ ఏ కాలనీలోని కామధేను స్తంభాల పిరమిడ్స్ యోగా, ధ్యాన మందిరంలో సందీప్ ఈశ్వరి దంపతుల మొదటి కూతురు మొలుగూరి నక్షత్ర నాల్గవ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ధ్యాన, యోగ సెంటర్ లోని సుమారు వందమందికి జన్మదినం సందర్భంగా అన్నదాన వితరణ కార్యక్రమం నక్షత్ర తల్లిదండ్రులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్నదానం కన్నా గొప్పది ఏది లేదని ఎవరికి తోచినంత వారు బీదలకు సాయం చేస్తే గొప్పవారు అవుతారని మనం సంపాదించిన దాంట్లో ఎంతో కొంత అన్నదానం రూపంలో ఏర్పాటు చేస్తే సంతోషంగా బీదలు సంతోషిస్తారని. మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు బీదలకు అన్ని రకాలుగా సహాయం చేసేందుకు ముందుంటామని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దాతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధ్యాన యోగ సెంటర్ నిర్వాహకులు, కే టి పి ఎస్ డి వై సి సి నాగరాజు ,సారయ్య, నాగేశ్వరరావు ,సుధారాణి, కుసుమకుమారి, అరుణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేత ప్రశంసాపత్రం అందుకున్న మోదుగు క్రాంతి

### ఉత్తమ సేవా అధికారిగా గుర్తింపు,పలువురి ప్రశంస



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** ఉత్తమ సేవా అధికారిగా జిల్లా రవాణా శాఖలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జూలూరుపాడు గ్రామానికి చెందిన మోదుగు క్రాంతి కుమార్ ఎంపికయ్యారు. ఆదివారం జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన క్రాంతి కుమార్ ను కలెక్టర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జూలూరుపాడు పరిసర ప్రాంత ప్రజలకు సుపరిచితుడైన క్రాంతి కుమార్ ను పలువురు రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు,స్నేహితులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకొని,ఉద్యోగ జీవితంలో ఉన్నత పదవులు అందుకోవాలని క్రాంతికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఢిల్లీ శాసనసభ సుల్తాన్ పూర్ మజ్రా (ఎస్సీ)ఎన్నికల పార్టీ కో అబ్జర్వర్‌గా ఎండి ఖాజాగౌస్ మొయినుద్దీన్

### నియామక పత్రాన్ని అందించిన టి ఎఫ్ డి సి చైర్మన్ పోదెం వీరయ్య



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** త్వరలో జరగనున్న ఢిల్లీ నియోజకవర్గ శాసనసభ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ (సుల్తాన్పూర్ మజ్రా.. ఎస్సీ) కోఅబ్జర్వర్గా ఇల్లందుకు చెందిన టి పి సి సి ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ మొయినుద్దీన్ ను నియమించినట్లు ఏఐసీసీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ గార్హి ఎంపీ తెలిపారు. ఈ మేరకు ఏఐసీసీ నుండి విడుదలైన నియామక పత్రాన్ని రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య సోమవారం నాడు హైదరాబాదులో కాజా గౌస్ మొయినుద్దీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా మొయినుద్దీన్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో గతంలో కేటాయించిన నియోజకవర్గాన్ని గెలిపించుకున్నారని, అదేవిధంగా ఈసారి కూడా తనపై నమ్మకంతో సుల్తాన్పూర్ మజ్రా ప్రాంతాన్ని కేటాయించారని, తన శాయ శక్తుల కృషిచేసి అభ్యర్థి గెలుపు కోసం కష్టపడతానని అన్నారు. తన నియామకం కోసం కృషి చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఇల్లందు వాసవి క్లబ్ అధ్యక్షుడిగా బోనగిరి రవికిరణ్







### అంగరంగ వైభవంగా జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవం

### హాజరైన క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు,ఎమ్మెల్యే కోరం, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక కళాస్ బస్తీ లోగల ఆర్యవైశ్య సత్రం నందు ఆదివారం రాత్రి వాసవి క్లబ్ 2025వ సంవత్సర అధ్యక్షుడిగా బోనగిరి రవికిరణ్ ను ప్రధాన కార్యదర్శిగా కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారిగా తీర్థాల నాగరాజును మరియు మిగతా కార్యవర్గ సభ్యులను గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించి కొత్త క్లబ్ సభ్యులు ప్రతి ఒక్కరు కూడా ఈ సంవత్సరం మంచి సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. తరువాత శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అంటేనే సేవ, ఈసారి యువకులు సేవ చేయుటకు ముందుకొచ్చిన సందర్భం అభినందనీయమని కొనియాడారు, మీ సంఘం ద్వారా ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. నూతన అధ్యక్షుడు రవి కిరణ్ మాట్లాడుతూ నాకు ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించిన ఇల్లెందు ఆర్యవైశ్యులందరికి రుణపడి ఉంటానని ఈ 2025 వ సంవత్సరం బెస్ట్ క్లబ్ గా ఇంటర్నేషనల్ లెవెల్ లో ఇల్లందు ని తీర్చిదిద్దుతానని కుల,మత బేధాలు లేకుండా క్లబ్ సేవల ను అందరికీ అందేలా చేస్తానని అన్నారు. ప్రమాణ స్వీకారానంతరం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు చైర్మన్ గా పరిపాలన లో చివరి రోజు అయిన%శీ%దున ఇదే రోజున వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ మరియు ఇల్లెందు ఆర్యవైశ్యులు అందరూ కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథి గా దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నీటి పారుదల శాఖ డి.ఈ రవికుమార్ , స్థానిక జెకె కాలనీ హరిహర క్షేత్రం చైర్మన్ సదానందం, వాసవి క్లబ్ పెద్దలు చిదిరాళ లింగయ్య , గుంటుపల్లి దివాకర్ గుప్తా, మా షెట్టి వరప్రసాద్, అర్వేపల్లి రాధాకృష్ణ , శీమ కుర్తి రాజ మనోహర్, ధీమా కూర్తి నాగరాజ తరుణ్, జనార్ధన్, రోశయ్య, సతీష్ కుమార్,మధుబాబు, సైఫా రాజశేఖర్,ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగురి నగేష్, మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు పొద్దుటూరు నాగేశ్వరరావు, యువజన అధ్యక్షుడు అను బాబు, మహిళా అధ్యక్షురాలు పుల్లూరు జ్యోతి,ఇంకా ఇతర వాసవి క్లబ్ సభ్యులు మరియు ఆర్యవైశ్య సభ్యులు,ఇల్లందు ఆర్యవైశ్య పెద్దలు, ముఖ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లాలో సీపీఎం నిర్మాణాత్మక పాత్ర పోషించేలా ప్రణాళిక





### రాష్ట్ర ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించేలా ఉద్యమాలకు శ్రీకారం

### సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు.



**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజా సాయలపై నిర్మాణాత్మక పాత్ర పోషించే లా ప్రణాళిక బద్ధమైన పనిని చేస్తామని తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలో చర్చల సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు . సీపీఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లాలో జనవరి 25 నుండి 28 వరకు జరుగుతున్నాయి. రాష్ట్ర మహాసభల సందర్భంగా కార్యదర్శి నివేదికపై జరిగిన చర్చల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధులు విస్తృతమైన చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలం లో ప్రజా సమస్యలపైన చేసిన కృషి,క్షేత్ర స్థాయి లో పార్టీ అభివృద్ధి కోసం జరిగిన కృషి,వచ్చిన అనుభవాలపై చర్చలు జరిపామని అన్నారు. రాష్ట్రం లో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ ల అమలుపై భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని,సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ప్రజలను సంసిద్ధులను చేసి మిలిటెంట్ పోరాటాలను నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు. ఒకవైపు ప్రజా పోరాటాలు చేస్తూనే,మరోవైపు మతోన్మాద శక్తుల పట్ల వ్యతిరేకంగా ఉద్యమించాలని చర్చించడం జరిగిందనీ అన్నారు. మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో జరిగిన కృషి,అనుభవాలను, జరగబోయే పోరాటాలు వివరాలు తో కూడిన రిపోర్టు నీ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు లు ప్రవేశపెట్టారు. ఈ సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,ఎ.జె.రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,జిల్లా కమిటీ సభ్యులు 36 మంది ప్రతినిదులు పాల్గొన్నారు. ఈ మహాసభలకు సీపీఎం అగ్ర నేతలు పోలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్,విజయరాఘవన్,బీవీ రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ పుణ్యవతి, హేమలత ,అరుణ్ కుమార్, మమత తదితరులు హాజరయ్యారయ్యారు .

# వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలి

## -బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముదాం డిమాండ్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొద్ది నెలలుగా సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కె.వి రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ముదాం శ్రీనివాసరావు మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డును భవన నిర్మాణ రంగ కార్మికులు ప్రభుత్వంపై కొట్లాడి సాధించుకున్నారన్నారు. కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం సెస్సు ద్వారా వచ్చిన నిధులను వెల్ఫేర్ బోర్డు ద్వారా వారి సంక్షేమానికే ఖర్చు చేయాలని అన్నారు.భవన నిర్మాణ కార్మికులకు,వారి కుటుంబాలకు వృత్తి నైపుణ్య శిక్షణను కార్మిక సంక్షేమ మండలి ద్వారా అందించాలని డిమాండ్ చేశారు.మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కుట్టు శిక్షణ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతు ందన్నారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా భవన నిర్మాణ రంగ కార్మికులు డెత్ క్లెయిమ్స్, డెలివరీ, వివాహ గిఫ్టుల కోసం కార్మిక శాఖ యందు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు, ప్రభుత్వం వెంటనే ఆయా నిధులను విడుదల చేసి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ... భవిష్యత్తులో ఎన్జీఆర్ ఫౌండేషన్ తరపున భవన నిర్మాణరంగ కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం ఎలక్ట్రికల్ వర్క్స్, పెయింటింగ్,డ్రైవింగ్ తదితర వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు,ఈ శిక్షణ కేంద్రాలలో కార్మికులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని తమ కుటుంబ జీవనోపాధికి కావలసిన వృత్తి నైపుణ్యాల్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఇప్పటికే ఫౌండేషన్ తరపున సిపి ఎం కార్యాలయంలో నెలనెలా వైద్య శిబిరం, వికలాంగులకు వృత్తి నైపుణ్య శిబిరాలు, యువతి యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకి అందిస్తామన్నారు.ఈ సదావకాశాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ సభ్యులు చెరువు నరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ,ఎస్కే జమాల్,కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్,షేక్ అబ్దుల్లా, మంకెనపల్లి నరసింహారావు, మహిళాకుట్టు శిక్షణ ట్రైనర్ గుగులోత్ స్వరూప, మల్లికార్జున,నాగమణి, పార్వతి,కరుణశ్రీ పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో ప్రతీ అధికారి అందుబాటులో ఉండాలి

## -ఎంపీడీఓ.యం.యర్రయ్య



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గ్రామ స్థాయిలో అన్ని శాఖల అధికారులు గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు.మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.గత నెలలో జరిగిన సమావేశంలో వచ్చిన అంశాల పై వాటి పరిష్కారాల ను అడిగి తెలుసుకున్నారు. శాఖల వారీగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని శాఖల పనులను శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల లో పనులలో వేగం పెంచాలని సూచించారు.పనుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.వసతి గృహాలలో విద్యార్థులకు అందించే మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం ను పర్యవేక్షించాలని అన్నారు. పారిశుద్యం పై అప్రమతంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు బి.చలపతిరావు, బాలకృష్ణ,భాస్కర్, నారాయణరావు,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఐ ఎమ్ డి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ జంగం లక్ష్మణ్ రావు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ బట్టి మల్లు విక్రమార్క మధిర నియోజకవర్గంలోని స్వయం సహాయక సంఘాల్లోని 60 వేల మంది మహిళలకు పాడి గేదెలన ఇప్పిస్తూ వాటి ద్వారా వచ్చే పాల అమ్మకం తో అదనపు ఆదాయం కల్పిస్తూ పేదల కుటుంబాల్లో జీవనొపాదుల పెంపుదలయే లక్ష్యంగా దానిలో భాగంగానే నిరుద్యోగ యువతీ యువకులకు పాల పరిశ్రమ ద్వారా ఉపాధికల్పనే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఆయన కలల ప్రాజెక్ట్ ఐన "ఇందిరా మహిళా డెయిరీ' '(IMD) కోసం గత కొన్ని సంవత్సరాలు గా నిరంతరం కృషి చేస్తున్నందుకు గాను "జంగం లక్ష్మణ్ రావు" అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఐ ఎమ్ డి) కు ప్రశంసా పత్రాన్ని అదనపు కలెక్టర్ డా శ్రీజా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్ సన్యాసయ్య లు సహకారంతో... గౌ జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఘనతంత్ర దినోత్సవం సందర్బంగా అందజేశారు . అలాగే ఎర్రుపాలెం లో గత సంవత్సరం దసరా పండుగ రోజున పాలశీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం లో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గ ఇందిరా మహిళా డెయిరీ ఏ పి ఎమ్ జె లక్ష్మణ్ రావు తో పాటు అప్పటి ఎర్రుపాలెం మండల ఏ పి ఎమ్ "కొట్టె వెంకటేశ్వర్లు" కూడా కృషి చేసినందున వారికి కూడా తగిన గుర్తింపునిస్తూ ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ అందజేశారు . గత సంవత్సరం వచ్చిన వరదల్లో జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థ లోని సెర్ప్ మరియు ఎమ్ జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది అందరూ ఐక్యంగా జిల్లా ఆఫీకారుల ఆదేశాల మేరకు యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం అందించిన నిత్యావ సరాలన్నింటిని వరదబాధితులకు సకాలంలో అందించుటలో ఎంతో కృషి చేసినందుకు గాను జిల్లా అధికారులకు సెర్ప్ , ఈ జి ఎస్ సిబ్బందికి తగిన గుర్తింపునిస్తూ ప్రశ%శీ%సా పత్రాలను అందించినందుకు గాను ఖమ్మం జిల్లా "సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంగం అధ్యక్షులుగా జె లక్ష్మణ్ రావు, ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ కి, అదనపు కలెక్టర్ మేడం కి , డి ఆర్ డి ఓ తదితర అధికారులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు .

# శాఖమూరి రమేష్‌పై అక్రమ కేసులు కొట్టివేత

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్,మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ శాఖమూరి రమేష్ పై సోమవారం కేసు కొట్టివేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన శాఖమూరి రమేష్, ప్రస్తుత మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రధాన అనుచరుడుగా ఉన్నారు. కాగా పార్టీలో కీలకంగా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. దీంతో గత ప్రభుత్వం హాయంలో అప్పటి ప్రజాప్రతినిధులు రమేష్ పై కక్ష సాధింపు లో భాగంగా అక్రమ కేసులు బనాయించారు. ఇటీవల నే రమేష్ పై ఉన్న రౌడీషీటర్ ను ఎత్తివేశారు. తాజాగా సోమవారం ఎస్సీ, ఎస్టీ అక్రమ కేసును న్యాయస్థానం కొట్టివేసింది.ఈ సందర్భంగా ఆయన. అభిమానులు మాట్లాడారు... రాజకీయ క్షక్షలో భాగంగా అక్రమ కేసులు బనాయించారని.... పేర్కొన్నారు.చట్ట పరంగా రమేష్ పోరాడారని అన్నారు. పలు అక్రమ కేసులు కొట్టివేసినట్టు పేర్కొన్నారు.క్లీన్ సీట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.తప్పుడు కేసులకు చెంపపెట్టుగా పేర్కొన్నారు.

# దేవాలయం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి

## -ఆలయ కమిటి చైర్మన్ మన్నె రవి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





గంగమ్మ తల్లి దేవాలయం అభివృద్ధి ని శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కమిటి చైర్మన్ మన్నె రవి పేర్కొన్నారు. సోమవారం స్థానిక దేవాలయ ంలో యాదవ సంఘం, గంగమ్మ కమిటి ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. దేవాలయం నూతన కమిటి పై చర్చించారు. కమిటిలో చైర్మన్ గా మన్నె రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యాక్షుడు గా కురాకుల ఉపేందర్, కోశాధికారి గా మొగరపు రోశయ్య,కమిటి సభ్యులు గా తెల్లమేకల శేషుబాబు, దోతి చంద్రం,చిలకల ఉపేందర్, దిద్దు రాములు,రేపాకుల కుమార్,మెట్టేల సంపత్, చిన్నబోయిన మల్లయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేవాలయం అభివృద్ధికి పాటుపడుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మన్నె కృష్ణారావు,గొలుసు రవి తదితరులు పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు సీజ్ ..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



ం కూసుమంచి మండలం కేంద్రంలో ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీలో నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకునీ పోలీస్ స్టేషన్ కు తరలించారు.. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు ద్విచక్ర వాహనదారులను హెచ్చరించారు. నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపైన తిరిగితే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా కేసులు నమోదు చేస్తామని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.. మొత్తం 25 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ట్రైనీ ఎస్ఐ కిషోర్ కుమార్, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ శైలజ, హెడ్ కానిస్టేబుల్లు వెంకటేశ్వరరావు, రఫీ, ఏజాజ్,రాము, నాగరాజు, కిషోర్ ఉన్నారు..